APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | ఆదివారం, 12 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 44 | పేజీలు 12 | వెల : 5/-

## బిసి రిజర్వేషన్లపై సుప్రీంను ఆశ్రయించండి

ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందన్న కవిత

2లో..

## బనకచర్లను అడ్డుకుని తీరుతాం

### హరీశ్‌రావుది అసత్య ప్రచారం
### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నీలగిరివార్త:ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకుని తీరుతామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల మాతృవియోగం పొందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని.. ఉత్తమ్ మరో మంత్రి సీతక్కతో కలిసి శనివారం హనుమకొండలో పరామర్శించారు. అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడారు. "బనకచర్లపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను స్వయంగా కలిసి లిఖితపూర్వకంగా -మిగతా 2లో

## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో టీషర్టుల ఉత్పత్తిపై కేటీఆర్ హర్షం



హైదరాబాద్:(నీలగిరివార్త):వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉత్పత్తిపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (%ఖు=%) హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. మొదటి యూనిట్ ఉత్పత్తి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ మార్కెట్లకు టీషర్టులు ఎగుమతి చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2023లో కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో ఫ్యాక్టరీలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 11 యంగ్ వన్ కార్పొరేషన్ ఫ్యాక్టరీలకు భూమిపూజ చేశామన్నారు. అన్ని యూనిట్లు ప్రారంభమైతే.. వరంగల్ ప్రధాన వస్త్ర కేంద్రంగా మారుతుందని వివరించారు. 'వ్యవసాయం నుంచి ఫ్యాషన్' నినాదంతో టెక్స్‌టైల్ పార్కును స్థాపించినట్లు కేటీఆర్ చెప్పారు.

## వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్యభూమిక

### ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి

- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ
- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ



న్యూఢిల్లీ,(నీలగిరివార్త): దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూ ట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి

-మిగతా 2లో

## బనకచర్లపై సర్కారు మౌనమేల?

### కేంద్రం లేఖ రాసి 20 రోజులవుతున్నా
## స్పందన లేదు: హరీశ్‌రావు



హైదరాబాద్(నీలగిరివార్త): ఏపీ చేపడుతున్న గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టు పీఎఫ్ఆర్ పరిశీలన ప్రక్రియ పురోగతిలో ఉందంటూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ రాష్ట్రానికి లేఖ రాసి ఇరవై రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఎందుకు ఉంటోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. శనివారం భారాస ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'బనకచర్ల విషయంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో ఏపీ క్రమంగా ముందుకు వెళ్తుంటే.. సీఎం రేవంత్‌రెడ్డి ఏపీకి పూర్తిగా సహకరిస్తున్నారు. వరద జలాలపై డీపీఆర్ పరిశీలన ఉండదు. దీనిపై కేంద్రాన్ని నిలదీయాల్సిన సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ ప్రాజెక్టుతో 423 టీఎంసీలు ఏపీ తీసుకుంటే ఎగువ రాష్ట్రాల వాటాగా కృష్ణాలో 112 టీఎంసీలు అపుతామని కర్ణాటక, 74 టీఎంసీలు ఆపుతామని మహారాష్ట్ర గత నెలలోనే కేంద్రానికి లేఖలు రాశాయి. దీనివల్ల అంతిమంగా తెలంగాణకు వచ్చే కృష్ణా జలాలపై ప్రభావం పడదా? ఈ విషయంలో ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది. బనచకర్ల సాధ్యం కాదని సీడబ్ల్యూసీ, అటవీశాఖ, పోలవరం అథారిటీలు ఇప్పటికే స్పష్టం చేసినా.. చంద్రబాబు ఒత్తిడికి భాజపా తలొగ్గుతోంది. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లకు బాధ్యత లేదా? సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా దిల్లీకి వెళ్లి పోరాడతారా లేదా? మొన్న మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు కర్ణాటక వెళ్లినప్పుడైనా.. ఆలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచొద్దంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఎం కోరలేదు. భారాస, కేసీఆర్‌లతోనే తెలంగాణ నీటి హక్కులకు రక్షణ అనేది ప్రజలు గమనించాలి.' అని పేర్కొన్నారు.



## 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్(నీలగిరివార్త): తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు.

## నా శాఖలో పొంగులేటి పెత్తనం.. 02

మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు

## 24 గంటలూ సందర్శకుల్ని ఆకర్షించాలి

### నవంబరులోగా పనులు ప్రారంభించాలి: సీఎం



## ఐకానిక్‌గా టీస్క్వేర్

### ఆ కట్టడంపై అంతర్జాతీయస్థాయి డిజిటల్ ఎలివేషన్

హైదరాబాద్(నీలగిరివార్త): రాయదుర్గంలో నిర్మించతలపెట్టిన టీస్క్వేర్‌ను ఐకానిక్‌గా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నవంబరు నెలాఖరునాటికి పనులు ప్రారంభించాలని సూచించారు. రాష్ట్రంలోని విద్యార్థులు, ఉద్యోగులు, కార్మిక బలగానికి కృత్రిమ మేధ%రి% నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఏఐ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఏఐహబ్ తాత్కాలిక వసతి కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో భవనాలు పరిశీలించాలన్నారు. ఈ హబ్ కోసం ప్రపంచ ప్రసిద్ధిచెందిన పలు సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శనివారమిక్కడ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి టీస్క్వేర్, ఏఐ హబ్ ప్రతిపాదిత అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు."సోషల్ మీడియా యుగం అవసరాల నేపథ్యంలో హైదరాబాద్‌ను ఒక డిజిటల్ కాన్వాస్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. టీస్క్వేర్ నిర్మాణానికి అత్యుత్తమ ప్రమాణాలతో, ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా డిజైన్లు పరిశీలించి అధికారులు ఆమోదించాలి. దీన్ని వినోదం, పర్యాటకం, ఆహారం, వ్యాపార కూడలిగా రూపొందించి, 24 గంటలూ సందర్శకుల్ని ఆకర్షించాలి. పెద్ద ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు, డిజిటల్ ప్రకటనలతో ప్రపంచస్థాయి డిజిటల్ డిస్‌ప్లే ఎలివేషన్‌గా ఈ కట్టడాన్ని తీర్చిదిద్దాలి. తద్వారా అక్కడికి వచ్చే సందర్శకులకు ఉల్లాసభరితమైన అనుభూతిని అందించాలి. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా డిజైన్లు ఆమోదించాలి. టీస్క్వేర్ భవనంలో యాపిల్ లాంటి అంతర్జాతీయ బ్రాండ్లు తమ అవుట్‌లెట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఇందులో యుటిలిటీ జోన్ ఉండాలి" అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

### ఒకే గొడుగు కిందకు

రాష్ట్రంలో ఏఐ కార్యక్రమాలు, స్టార్టప్‌లు, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లను ఒకేగొడుగు కిందకు తీసుకువస్తూ నగరంలో ఏఐ ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయనున్నాం. ప్రపంచ కంపెనీలు, పరిశోధన సంస్థలు, అంతర్జాతీయ ఏఐ హబ్‌లు సహకరించుకుంటూ నూతన ఆవిష్కరణలు రూపొందించేందుకు ఇది వేదికగా మారుతుంది. ఏఐ ఆధారిత ఆవిష్కరణలతో పాటు స్టార్టప్‌ల మద్దతుకు కార్పస్‌ఫండ్ ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఏఐలో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం 2024 నుంచి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గతేడాది సెప్టెంబరులో గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహించాం. ప్రభుత్వ అధికారుల కోసం ఏఐ కేటలిస్ట్ ప్రోగ్రాం రూపొందించాం. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రస్థాయి డిజిటల్ ప్రజామౌలిక సదుపాయాలైన తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ (టీజీడెక్స్) ప్రారంభించాం" అని సీఎం తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్‌రంజన్, సంజయ్‌కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీఫైబర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీశాఖ డిప్యూటీ కార్యదర్శి భవేశ్‌మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కరుడుగట్టిన కాషాయ వాది బలవన్మరణం..

- పడే మోసిన ఎమ్మెల్యే పాల్వాయి, మాజీ ఎంపీ బోర్లకుంట..
- పోలీస్ శాఖపై కమలనాథుల తీవ్ర ఆరోపణలు..
- ఎమ్మెల్యే వినోద్ స్వామ్యుడు కాడు - దుర్గం చిన్నయ్య..
- కదిలి వచ్చిన బండి. ప్రభుత్వానికి, పోలీస్ శాఖకు సవాల్..





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని వేమన పల్లి మండలం భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు ఏటా మధుకర్ శుక్రవారం ఉదయం నీల్వాయి అటవీ ప్రాంతంలో ఉరివేసుకుని బలవన్మరణంనానికి పాల్పడిన ఘటన ఉత్తర జిల్లాలో సంచలనంగా మారింది. రాజకీయంగా ఎదుర్కోలేక తన పై తప్పుడు కేసులు పెట్టించిన రుద్రబట్ల సంతోష్ కుమార్, గాలి మధు, చింతకింది కమలలు తన చావుకు కారణం అంటూ మృతుడు మధుకర్ లేఖలో పేర్కొన్నారు. తన కుటుంబానికి బీజేపీ పార్టీ అండగా ఉండాలని తన కుటుంబని కాపాడాలని రాసారు. అత్యాచారయత్నం, అట్రాసిటీ వంటి అక్రమ కేసులు ముధుకర్ పై పెట్టడం స్థానిక ఎస్.ఐ కోటేశ్వర రాజ్ నిత్యం వేధింపులు సైతం ఉన్నట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ మరికొంది పేర్లు చేర్చి ఫిర్యాదు చేయడం దానికిముందే ఎస్.ఐ.ను బదిలీ కావడం జరిగింది. లేఖలో పేరుకున్న ముగ్గురి పేర్లతో -మిగతా 2లో

## కరుడుగట్టిన కాషాయం వాడి

# బలవన్మరణం..

-మొదటి పేజీ తరువాయి



ఎహా మరో పదిమందిపై కేసు నమోదు చేశారు పోలీసులు. ముధకుర్ మృతికి కారకులైన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ అప్పటివరకు సంఘటన స్థలం నుంచి మృతదేహన్ని తరలించేది లేదు అని బీజేపీ నేతలు, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శుక్రవారం ఉదయం నుండి శనివారం వరకు అక్కడే భీష్మించుకుని కూర్చున్నారు. శనివారం పోస్టుమార్టం అనంతరం జరిగిన అంతిమ యాత్రలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, మాజీ ఎంపీ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా అధ్యక్షుడు నాగునూరి వెంకటేశ్ గౌడ్, దుర్గం అశోక్ లు మృతదేహం పై పార్టీ జెండా కప్పి పడే మోసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఏటా మధుకర్ మృతి భారతీయ జనతా పార్టీకి తీరని లోటు అని ఆత్మహత్యకు పురిగొల్పిన ఎస్.ఐ వెంటనే సస్పెండ్ చేసి ఎస్.ఐ పై కేసు నమోదు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీస్ శాఖ ప్రజల కోసం పని చేయడం లేదని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న అశాంతి నెలకొంది అని పోలీస్ శాఖ పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల పై నాన్ బెయిలబుల్ కేసు కట్టి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.....

**ఎమ్మెల్యే స్వామ్యుడు కాదు - దుర్గం చిన్నయ్య..**

ఎమ్మెల్యే వినోద్ అనుచరుల వేధింపులతోనే మధుకర్ ఆత్మహత్య చేసుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. వేధింపులతో గతంలో దుర్గం శివరాం అనే యువకుడు సైతం ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ రాక్షసత్వం నడుస్తోందని, ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నారని ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను అరెస్ట్ చేయాలని ఎమ్మెల్యే వినోద్ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజల నమ్మకాన్ని కాపాడుకోవాలని అన్నారు.

**కదిలి వచ్చిన బండి.. బరోసా భద్రత బాధ్యత మాదే..**

ముధుకర్ మృతి విషయం తెలుసుకున్న బండి సంజయ్ జిల్లా అధ్యక్షుడు నాగునూరి వెంకటేశ్ గౌడ్ తో గంట గంటకు మాట్లాడుతు విషయం తెలుసుకున్నట్లు చెప్పారు. ఏటా మధుకర్ ది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ హత్య, కాంగ్రెస్ నాయకులు చేసిన హత్య అని బండి సంజయ్ అన్నారు. బిజెపి నాయకులు ఆత్మహత్య చేసుకోరని ఇక్కడ మారుమూల గ్రామంలో కరుడుగట్టిన కాషాయ దళం కార్యకర్త ఆత్మహత్య చేసుకున్నారు అంటే కాంగ్రెస్ నాయకులు పోలీసులు కలిసి ఎంతగా ఇబ్బంది పెడితే బలవన్మరణంకు పాల్పడతాడని అన్నారు. మధుకర్ ది చిన్న గృహం అని రెండు గదులు మాత్రమే ఉన్నాయని అందులో ఆరుగురు కుటుంబ సభ్యులు జీవనం సాగిస్తున్నారని అన్నారు. కూతురి వివాహం కోసం ఉన్న రెండు గుంటల భూమి అమ్ముకొని పెళ్లి చేసిన తండ్రి మధుకర్ అని నిరుపేద మధుకర్ నిజాయితీ కార్యకర్త అని అన్నారు. మధుకర్ కుటుంబానికి బిజెపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ భద్రత ఉంటుందని అది తమ బాధ్యత అని అన్నారు. ఆత్మహత్యలు పరిష్కారం కాదని అక్రమ ఎస్టి ఎస్సి కేసులు పెట్టిన పోలీసులు మునుముందు అరెస్టులు లాఠీ చార్జీలు జైళ్లలో పెడతారని వాటికి బిజెపి కార్యకర్తలు భయపడారని అన్నారు. తీవ్రవాదులను నక్సల్స్ ను ఎదుర్కొని కూకటివేళ్లతో నిర్మూలిస్తున్నామని అవినీతి అధికారులు కాంగ్రెస్ నాయకులు ఎంత అని అన్నారు.. 48 గంటల్లో నిందితులను అరెస్టు చేయాలని నిర్లక్ష్యం వహించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల రామగుండం హైదరాబాద్ పోలీస్ కార్యాలయాలని ముట్టడిస్తామని అవసరమైతే గుణపాఠం చెబుతామని మండిపడ్డారు. ఇది రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామ్ చందర్రావు చెప్పిన మాటలను నేను చెబుతున్న అని అన్నారు.

## వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

-మొదటి పేజీ తరువాయి



ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాల కు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందు కు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చింద న్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందే మీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నా రు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరిం చారు. వ్యవసాయరం గానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీ తిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీన మవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజ నాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామ ని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమ తులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధా న్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరా దని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరు గైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగై న జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోం దన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

## జొన్న, మక్కలను మద్దతు ధరల పథకంలో చేర్చాలి

### కేంద్ర వ్యవసాయ మంత్రికి తుమ్మల లేఖ



**హైదరాబాద్(నీలగిరివార్త):** మద్దతు ధరల పథకం (పీఎస్ఎస్) పరిధిలోని పంట ఉత్పత్తులను వంద శాతం కేంద్రమే కొనుగోలు చేయాలని, ప్రస్తుతమున్న 25% సీలింగ్‌ను ఎత్తివేయాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ పథకం పరిధిలో నువ్వులు, శనగలు, వేరుసెనగ, సోయాబీన్, పెసలు ఉన్నాయని... జొన్న, మక్కలను సైతం చేర్చాలని కోరుతూ కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి శనివారం లేఖ రాశారు. పత్తి, పామాయిల్‌కు సంబంధించిన దిగుమతి సుంకాల విధానం దేశీయ మార్కెట్ సీజన్‌లకు అనుగుణంగా ఉండేలా కేంద్ర వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా ధనధాన్య కృషి యోజనను ప్రధానమంత్రి నరేంద్రమోదీ శనివారం దిల్లీలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల తన నివాసం నుంచి వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలను పథకంలో చేర్చడంపై శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సైతం జాతీయ వ్యవసాయ పరిశోధన, నిర్వహణ సంస్థ(నార్మ్)లో పథకం ఆవిష్కరణను ఆన్‌లైన్‌లో చూశారు. అనంతరం ఐఐఓఆర్‌లో సంస్థ డైరెక్టర్ ఆర్‌కే మాథుర్‌తో కలిసి రైతులకు కుసుమ విత్తనాలను పంపిణీ చేశారు.

## బనకచర్లను అడ్డుకుని తీరుతాం

-మొదటి పేజీ తరువాయి

తెలంగాణ అభ్యంతరాలు తెలిపాం. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ మేం ఆలమట్టి ఎత్తు పెంపును వ్యతిరేకిస్తున్నాం. బనకచర్ల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు అసత్య ప్రచారాలు చేస్తున్నారు. కృష్ణా, గోదావరి జలాశయాల్లో తెలంగాణకు నష్టం జరగడానికి కారణం భారాసయే. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై మేం ట్రైబ్యునల్ ఎదుట సమర్థంగా వాదనలు వినిపించాం. ఈ విషయంలో రాజీ పడబోం' అని ఉత్తమ్ వివరించారు. సమావేశంలో ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యేలు నాగరాజు, మాధవరెడ్డి, రామచంద్రునాయక్ పాల్గొన్నారు.

# అధిక వడ్డీ పేరుతో రూ.50 కోట్ల మోసం..

## నిందితుడి అరెస్టు




**నల్గొండ:(నీలగిరివార్త):** అధిక వడ్డీ పేరుతో రూ.50 కోట్ల మేర మోసానికి పాల్పడిన నిందితుడిని నల్గొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రెండు విలువైన కార్లు, ఆస్తి పత్రాలు, బాధితులకు ఇచ్చిన ప్రామిసరీ నోట్లు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను ఎస్పీ శరత్ చంద్ర పవార్ మీడియాకు వెల్లడించారు. పీఏ పల్లి మండలం, వద్దిపట్ల గ్రామానికి చెందిన రమావత్ బాలాజీ 2020లో ఐస్‌క్రీమ్ పార్లర్ వ్యాపారం ప్రారంభిస్తానని చెప్పి.. బంధువుల వద్ద రూ.5 లక్షలు రూ.2ల వడ్డీకి తీసుకున్నాడు. వ్యాపారంలో నష్టపోయి.. రియల్ ఎస్టేట్ వ్యాపారం వైపు అడుగులు వేశాడు. రూ.6 వడ్డీ చొప్పున అదే గ్రామానికి చెందిన వారి దగ్గర నుంచి రూ.15 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. సకాలంలో వడ్డీ చెల్లిస్తూ నమ్మకం కలిగించాడు. మరికొంత మంది ఏజెంట్లను నియమించుకొని.. చుట్టుపక్కల గిరిజన తండాల్లో అధిక వడ్డీకి అప్పులు తీసుకున్నాడు. ఈ డబ్బుతో బంధువులు, స్నేహితుల పేరిట వ్యవసాయ భూములు, ఇళ్లు, ఖరీదైన కార్లు, బైక్‌లు కొనుగోలు చేసి జల్సాలు చేసేవాడు. ఇంకా అధిక డబ్బులు వసూలు చేసే ఉద్దేశంతో నెలకు రూ.10 వడ్డీ ఇస్తానని జనాలను నమ్మించి రూ.కోట్లలో డబ్బులు వసూలు చేసి.. వడ్డీ మాత్రమే ఇచ్చి బాధితుల వద్ద ఉన్న ప్రామిసరీ నోటు వెనుక వడ్డీ ఇచ్చినట్లు రాసి ఇచ్చేవాడు. బ్యాంక్‌లో వచ్చే వడ్డీ కంటే పది రేట్లు ఎక్కువ వడ్డీ ఇవ్వడంతో జనాలు ఆకర్షితులై బాలాజీ నాయక్‌కి అధికమొత్తంలో డబ్బులు ఇచ్చారు. గత కొన్ని నెలలుగా బాధితులకు అసలు, వడ్డీ డబ్బులు ఇవ్వలేకపోయే సరికి.. వారంతా అతడిపై ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో వారి నుంచి తప్పించుకొని పారిపోయాడు. తాజాగా నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు.. రిమాండ్‌కి తరలించారు.

## బిసి రిజర్వేషన్లపై సుప్రీంను

# ఆశ్రయించండి

### ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందన్న కవిత

**హైదరాబాద్,(నీలగిరివార్త):** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును రేవంత్ సర్కార్ ఆశ్రయించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని.. ఇకనైనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లతోపాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం తెలిపి 6 నెలలు గడిచిందని గుర్తు చేశారు. ఈ రెండు బిల్లులు రాష్ట్రపతి వద్దకు చేరినా ఆమోదం పొందలేదని తెలిపారు. ఈ బిల్లుల చట్టబద్ధత కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిన్న ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే సవరణ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద, చట్ట సవరణ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే రేవంత్ సర్కార్ తెచ్చిన జీవో నం.9 పై హైకోర్టు స్టే విధించిందని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం 8.30 గంటల ప్రాంతంలో హైకోర్టు ఉత్తర్వుల కాపీ అందిందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులను ఆరు నెలలుగా కోల్డ్ స్టోరేజీలో పెట్టిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతిపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేయాలని పేర్కొన్నారు. అటు రాష్ట్ర ప్రభుత్వం సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై యోచిస్తోంది. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం అత్యున్నత న్యాయస్థానంలో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పర్మిషన్ ఇవ్వాలని కోరనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా మొదలైనందున హైకోర్టు జోక్యం సరికాదని సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించనుంది.

# సిఎం రేవంత్ రెడ్డి నల్లమల పిల్లి

### కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా ఉలుకేదీ

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెటకారం



**హైదరాబాద్(నీలగిరివార్త):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి అని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కింది నుంచి గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, మన బ్రతుకు ఏం కావాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మొన్న మల్లికార్జున ఖర్గేను పరామ ర్శించడానికి కర్ణాటకకు వెళ్లినప్పుడు, ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు గురించి సిద్ధరామయ్య, శివకుమార్ దగ్గర మాట్లాడు తాడను కున్నా. వాళ్ళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా రేవంత్ రెడ్డి మాట్లాడ లేదు. ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుద్దని కనీసం బుద్ధి రేవంత్ రెడ్డికి లేదు. రాహుల్ గాంధీతో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఫోన్ కూడా చేపించలేకపోతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఢిల్లీకి బ్యాగులు మోయడం ఒక్కటే పని కాదు.. తెలంగాణ బాగోగుల గురించి కూడా పట్టించుకో అని హరీష్ రావు సూచించారు. ఏపీ 463 టీఎంసీల నీళ్లు మళ్లిస్తే నేను మీద 112 టీఎంసీలు ఆపుకుంటా అని కర్ణాటక అంటుంది.. నేను 74 టీఎంసీలు ఆపుకుంటా అని మహారాష్ట్ర అంటుంది. 112 టీఎంసీలు కర్ణాటక, 74 టీఎంసీలు మహారాష్ట్ర ఆపితే మన పరిస్థితి ఏంది. మాట్లాడితే నల్లమల బిడ్డ అంటాడు.. ఆ నల్లమలను అనుకొని పారే కృష్ణా నదిలో ఆ మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరిగితే ఎందుకు మాట్లాడటం లేదు. నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా.. ఎందుకు మాట్లాడటం లేదు. పులి అయితే మాట్లాడేవాడివి.. పిల్లివి, ఎలుకవు కాబట్టి మాట్లాడటం లేదు అని హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు.

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్న

# తెలంగాణ ప్రభుత్వం!



**హైదరాబాద్:(నీలగిరివార్త):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికల నిర్వహణకు అనుమతించాలని కోరనుంది. ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైనందున ఇందులో హైకోర్టు జోక్యం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో వాదించనుంది. జీవో 9ను అమలు చేయాలని కోరనుంది. సుప్రీంకోర్టుకు వెళ్లే అంశంపై కాంగ్రెస్ నేతలు జూమ్ సమావేశం నిర్వహించారు. సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో మాట్లాడారు.

## ఐపిఎస్ అధికారి ఆత్మహత్యపై సిఎం దిగ్భ్రాంతి

### కులం దురహంకారానికి నిదర్శనమన్న రేవంత్

**హైదరాబాద్ (నీలగిరివార్త):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హర్యానా కేడర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై పూరన్ సింగ్ ఆత్మహత్య చేసుకోవడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా జరిగిన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కులం కారణంగా బలవంతంగా ఆత్మహత్య చేసుకున్న ఘటనకు ఈ ఐపీఎస్ అధికారి మృతి ఒక ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. అడిషనల్ డీజీపీ స్థాయి అధికారిని కులం పేరుతో వేధించడం చూస్తే.. సామాన్య ప్రజల దయనీయ జీవన పరిస్థితులను అర్థం చేసుకో వచ్చునన్నారు. ఇలాంటి అసహనకర సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర ఆందోళనకరమని విచారం వ్యక్తం చేశారు.

## నా శాఖలో పొంగులేటి పెత్తనం..

### మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు



**హైదరాబాద్:(నీలగిరివార్త):** తన శాఖలో, వరంగల్ జిల్లా రాజకీయాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెత్తనం చేస్తున్నారని, ఆయన జోక్యం మితిమీరుతోందని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి శనివారం కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని మంత్రి పీఆర్ఓ మీడియా కు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే కార్యాలయానికి వారు నేరుగా ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ములుగు జిల్లా మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనుల టెండర్లలో పొంగులేటి జోక్యం చేసుకున్నారని ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
ఆదివారం
12.10.2025

# మున్నూరు కాపులు అభివృద్ధి చెందాలి

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

తెలంగాణలో అత్యధిక శాతం జనాభా కలిగిన మున్నూరు కాపులు రాజకీయాలకతీతంగా ముందుకు సాగి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ కోరారు. కరీంనగర్ లోని మంకమ్మ తోటలో మున్నూరు కాపు సంఘ%శీ% తెలంగాణ రాష్ట్ర సభ్యత్వాన్ని గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ చే చేపించడం జరిగింది.అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపించేందుకు సభ్యత్వం ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి బలమైన శక్తిగా తయారు కావాలన్నారు. మున్నూరు కాపులు రాజకీయంగా, వ్యాపారంగా, విద్య పరంగా అభివృద్ధి చెందాలని అన్నారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్ పటేల్ ,రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్ కుల బాంధవులు పాల్గొన్నారు.



# తరల్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు

## యుటిఎఫ్ హర్షం.

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోగల ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటుగా తరల్ శిక్షణ ఇవ్వడంతోపాటు సీసీఎల్ సి సి ఎల్ మంజూరు చేయడం వర్షం నియమని మండల యూట్యూబ్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ యుటిఎఫ్ నాయకులు రెండవ శనివారం సెలవు దినం కావడంతో తరల్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలని కోరడమైనది. ఆ సందర్భంగా జిల్లా అధికారులకు ఎవరైతే ఉపాధ్యాయులు రెండవ శనివారం రోజు తరల్ శిక్షణ ప పొందా రో వారికి సిసిఎల్ మంజూరు చేస్తున్నట్లు శిక్షణ కేంద్రంలో ప్రకటించారు. ఈ సందర్భంగ మండలం యుటిఎఫ్ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.అయితే సిసిఎల్ కు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని విడుదల చేయాలని కోరడమైనది . ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎస్ బాలకృష్ణ జిల్లా కార్యదర్శి ఎస్ కన్నయ్య జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కే రఘునాథ్ మండల ప్రధాన కార్యదర్శి కే రాజారావు కార్యదర్శి జి దుక్కు టి సుబ్బారావు పాల్గొన్నారు



# చిక్కుల్లో పడ్డ ఫిరాయింపుదారులైన ఎమ్మెల్యేలు

**తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఇరకాటంలో పడ్డారు.**
**బీఆర్ఎస్ లో ఉండలేక, కాంగ్రెస్ లోకి వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నారు.**

బీఆర్ ఎస్ లో ఉండలేక, కాంగ్రెస్ లోకి వెళ్లలేక నానా అవస్థలు?

ఏ పార్టీ కండువా వేసుకోకుండా ఉండడమో? పెద్ద సవాల్?

తమ ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో? అనుచరుల అయోమయం?

ఏ పార్టీ వారిని రమ్మంటే ఏం అవుతుందో అని ఎమ్మెల్యేల టెన్షన్?

**చెన్నూరి అన్వేషి**

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

అసలు తమ ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో తెలియక అనుచరులు అయోమయంలో పడ్డారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశామని వాళ్లు చెబుతున్నారు. దీంతో బీఆర్ ఎస్ లో తిరగలేక కాంగ్రెస్ కండువా వేసుకుని బయట కనిపించలేక సతమతం అవుతున్నారు. అసలు ఏ పార్టీలో ఉన్నారో వారు క్లారిటీగా చెప్పలేకపోతున్నారు. ఇంకోవైపు స్పీకర్ విచారణ కొలిక్కి రాకపోవడం తో వీళ్లు పలానా పార్టీ అని చెప్పుకోలేకపోతున్నారు.పోనీ తమ అనుచరులను వెంటేసుకుని తిరుగుదామంటే ఏ పార్టీ వారిని రమ్మంటే ఏం అవుతుందో అనే టెన్షన్ ఎమ్మెల్యేల్లో మొదలైంది. ఎందుకంటే ఎమ్మెల్యేగా తాము పార్టీ మారలేదని మీదకు చెబుతున్నారు. కానీ వారి కింది



స్థాయి నాయకులు మొత్తం పార్టీ మారిపోయారు. కాబట్టి ఇప్పుడు వాళ్లను ఏ పార్టీ కండువా వేసుకోకుండా ఉంచడం పెద్ద సవాల్ అయిపోయింది. బీఆర్ ఎస్ గుర్తుపై గెలిచిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పరిస్థితి అధ్వానంగా మారింది. వీరిద్దరూ సీఎం దగ్గర కండువా కప్పుకున్న ఫొటోలే బీఆర్ ఎస్ దగ్గర ఉన్నాయి. కానీ వీరు బీఆర్ ఎస్ లో తిరగలేని పరిస్థితి నెలకొంది.వీరిద్దరే కాదు బీఆర్ ఎస్ కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా ఏ పార్టీలో ఉన్నామంటే క్లారిటీగా చెప్పలేని పరిస్థితి. తమ నియోజకవర్గాల్లో బీఆర్ ఎస్ మీటింగులకు వీరు వెళ్లట్లేదు. అలా అని కాంగ్రెస్ మీటింగులకు వెళ్లలేని పరిస్థితి తయారైంది. సొంతంగానే తిరుగుతున్నారే తప్ప ఏ పార్టీకి టచ్ లో ఉండలేక పోతున్నారు. స్పీకర్ వద్ద విచారణ ముగిసి ఏదో ఒకటి ఫైనల్ అయితే తప్ప వీరికి ఇంకొన్నాళ్లు ఇబ్బందులు తప్పవు. వీరి ఎమ్మెల్యే సభ్యత్వం రద్దు చేయించాలని బీఆర్ఎస్ పట్టుబడుతోంది. కాబట్టి వెనక్కు రాలేక ముందుకు వెళ్లలేక వీరంతా గమ్మున ఉండిపోతున్నారు. మరి స్పీకర్ వీరి పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది వేచి చూడాలి.తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఇరకాటంలో పడ్డారు. బీఆర్ ఎస్ లో ఉండలేక, కాంగ్రెస్ లోకి వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నారు. అసలు తమ ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో? తెలియక అనుచరులు అయోమయంలో పడ్డారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.



కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశామని వాళ్లు చెబుతున్నారు. దీంతో బీఆర్ ఎస్ లో తిరగలేక కాంగ్రెస్ కండువా వేసుకుని బయట కనిపించలేక సతమతం అవుతున్నారు. అసలు ఏ పార్టీలో ఉన్నారో వారు క్లారిటీగా చెప్పలేకపోతున్నారు. ఇంకోవైపు స్పీకర్ విచారణ కొలిక్కి రాకపోవడం తో వీళ్లు పలానా పార్టీ అని చెప్పుకోలేకపోతున్నారు.

# మూల మలుపుల వద్ద ముచ్చెమటలు....!

కంప చెట్లతో మూసుకుపోయిన రహదారులు....?

మూలమలుపుల వద్ద వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం ...! - ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు...! - పట్టింపులేని సంబంధిత అధికారులు...! - గతంలో ప్రమాదాలు చోటుచేసుకుని గాయాల పాలైన వాహనదారులు...! - గుంతల మయంగా మారిన రహదారులు...!



**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:అక్టోబర్ 11:**

మునగాల:మండలంలోని వివిధ గ్రామా లకు వెళ్లే లింకురహదారులు మూలమ లుపుల వద్ద వాహనదారులకు ముచ్చే మటలు పట్టిస్తున్నాయి రహదారుల వెంట వెళ్లాలంటే వానహదారులు భయాందో ళనలకు గురవుతున్నారు దీనికి తోడు రహదారులు కనిపించకుండా విపరీతంగా పెరిగిన కంపచెట్లతో నిండి మూసుకు పోయాయి అది కనిపించక వాహన దారులు ప్రమాదలకు గురవుతున్నారు,అదే కోవకు చెందిన జాతీయ రహదారి కలకోవ, విజయరాఘవపురం జగన్నా ధపురం, నేలమర్రి, తాడువాయి, వెంకట్రాంపురం, గ్రామాల మధ్య వెళ్లే క్రాస్ లింకు రోడ్డు 5,10, కిలోమీటర్ల మేర విపరీతంగా కంప చెట్లు పెరిగి వాహనదారులకు కనిపించకపోవడంతో ఎదురుదురుగా వస్తున్న వాహనాలు ఢీకొని అనేక ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి దీనితోడు అడుగడుగున మూలమలు ఉండటంతో ఈ దారి గుండా వెళ్లే వాహనదారులు,బాటసారులు ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక భయాందోళనకు గురవుతున్నారు ఈ రహదా రిపై ట్రాక్టర్లు, భారీ వాహనాలు వెళ్తుండంతో వాహన దారులకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు వస్తున్నాయి, గుంతలమైన మారింది అదేవిధంగాజగన్నాధపురం నుండి కలకోవ నుండి తాడువాయి వరకు తాడువాయి నుండి నేలమర్రి వరకు నేలమర్రి నుండి మాధవరం వరకు వెళ్లే ప్రధాన రహదారి కూడా కంపచెట్లతో నిండి అడుగడుగున మూల మలుపులు చోటు చేసుకోవడంతో వాన దారులు అనేక ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి ఈ రహదారులపై వాహనదారులకు కనిపించక ఇబ్బందులకు గురి చేస్తున్నాయి రహదారులు ఈ విధంగా ఉంటే సంబంధిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవు వర్షం వచ్చినప్పుడు రహదారిపై ఏర్పడిన గుంతలు వర్షం నీటితో నిండిపోయి కనిపించకపోవడంతో వాహనదారులు కిందపడి గాయాల పాలైన సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో మట్టి రోడ్లుగా ఉన్న లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చారు ఆ రోడ్లు కాస్త గుంతల మయంగా మారాయి రోడ్లు భవనాల శాఖ అధికారులు, మంత్రులు, నాయకులు గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించి పాడైపోయిన రోడ్లను పట్టించుకోవాలని గ్రామాల ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు రోడ్ల వెంట పెరిగిన కంపచెట్లు తొలగిస్తేనే వాహనదారులు ప్రజలు నిరాదారులపై చేయడానికి వీలుగా ఉంటుంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం పట్టించుకోని వాహన దారులకు అసౌకర్యంగా మారి రహదారుల వెంట పెరిగిన కంపచెట్లను తొలగించి మూలమలుపులు కనిపించే విధంగా ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు వాహనదారులు కోరుతున్నారు...

# ఆదివారం నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి రాజన్న దర్శనం..

## వేములవాడ రాజన్న దర్శనాల్లో తాత్కాలిక మార్పులు..

## అభివృద్ధి పనుల దృష్ట్యా భక్తులకు తాత్కాలిక ఏర్పాట్లు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ రాజన్న ఆలయంలో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల కారణంగా భక్తుల దర్శనాల్లో, సేవల్లో తాత్కాలిక మార్పులు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈవో రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు..

**ఆదివారం నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో దర్శనం..**

ఈ అభివృద్ధి పనుల నేపథ్యంలో, భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో తాత్కాలిక ఏర్పాట్లు చేశారు.11అక్టోబర్ శనివారం నుండే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి దర్శనాలు ప్రారంభమయ్యాయి..

**నిత్య కైంకర్యాలు యథావిధిగా..**

12 ఆదివారం నుండి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని సాధారణ దర్శనాలను నిలిపివేయడం జరుగుతున్నప్పటికీ, ఆలయంలో స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలు మాత్రం యథావిధిగా, శాస్త్రోక్తంగా నిర్వహించ బడతాయని ఈవో స్పష్టం చేశారు..ఆలయ అభివృద్ధిలో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయానికి భక్తులు, ప్రజలు సహకరించి, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి రాజన్న దర్శనం చేసుకోవాలని దేవస్థానం అధికారులు కోరారు..





# కన్నుల పండుగగా పద సంచలనం ర్యాలీ

**నీలగిరి వార్త తాండూరు, అక్టోబర్ 11 :**





తాండూరులో కన్నుల పండుగగా పద సంచలనం ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తాండూర్ పట్టణంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వందలాది స్వయం సేవకులు గణవేష్(యూనిఫామ్) ధరించి పద సంచలనం(ర్యాలీ) చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధులు, పురవీధుల గుండా పత సంచలనం సాగింది. ప్రత్యేక వాహనంలో భరతమాత, సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ బలిరాం హెడ్గేవర్, గురూజీ చిత్రపటాలు ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించారు. దారి పొడవునా పుర ప్రముఖులు, యువకులు, మహిళలు, హిందూ సంఘాల నాయకులు పోటీపడి పూల వర్షం కురిపిస్తూ భారత్ మాతాకీ జై అంటూ చేసిన నినాదాలు పట్టణంలో మారుమ్రోగాయి. ఈ సందర్భంగా పలువురు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతినిధులు మాట్లాడుతూ. 1925న ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేటికీ వందేళ్లు పూర్తి చేసుకోవడంతో ఈ విజయదశమిన ప్రతి గ్రామాలలో పండగ వాతావరణంతో నేడు నగరాలలో కూడా పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. హైందవ చైతన్యం కోసం ఈ ర్యాలీ అని అన్నారు. ఈ దేశం నాది అనే భావన అందరిలో కలగాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాగిలాపూర్ సర్వే నెంబర్ 214 లో ప్రజల సమస్య ల పరిష్కారానికి కృషి

### రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ గాగిలాపూర్ సర్వే నెంబర్ 214 లో రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్బంగా ప్రజలను కలిసి వారి సమస్యల తెలుసుకున్న కిషోర్ రెడ్డి పరిష్కారానికి హామీ ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి గారు, ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ గారు, శ్రీశైలం ముదిరాజ్, దొంతి మహేష్ ముదిరాజ్, క్రిష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అపారిశుద్ధ్యంతో అవస్థల పాలవుతున్న చోడవరం

### అంటువ్యాధులు విష జ్వరాలుతో సహవాసం చేస్తున్న ప్రజానీకం -ప్లాస్టిక్ పై నిషేధాజ్ఞలు మిధ్య మండలంలో కానరాని తడి చెత్త, పొడి చెత్త డబ్బాలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం మండల కేంద్రంతో బాటు పాలు గ్రామీణ ప్రాంతాల్లో తలెత్తుత్తున్న అపారశుధ్య లోపాలతో ప్రజానీకం తరచూ అంటూ వ్యాధులు విష జ్వరాల బారిన పడుతున్నారని గ్రామస్తులు స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో 32 గ్రామ పంచాయితీల్లో రోడ్డుకు ఇరువైపులా చెత్త కుప్పలు నిరంతరం దర్శనమిస్తూనే ఉంటాయి. పంచాయితీల్లో పారిశుధ్య నిర్వహణ కొరవడుతుండడంతో నిత్యం దుఃఖంతో పూరితమైన, కలుషిత వాతావరణంలోనే ప్రజానీకం జీవనం వెళ్ళదీయాల్సి వస్తుంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నిత్యం డయేరియా, డెంగ్యూ, విష జ్వరాలు, అంటువ్యాధులు బారిన పడుతున్నట్లు ప్రభుత్వ వైద్యులు స్థానికులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ ముఖ్య నేతలు వస్తేనే తప్ప బ్లీచింగ్, ఫినాయిల్ ఉండదు,రక్షిత తాగునీటి పథకాల క్లోరినేషన్ కనీసం ఉండదు అని మహిళలు ఆరోపిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా దోమలు క్రిమి కీటకాలతో నిత్యం ప్రజలు సహవాసం చేయవలసి వస్తుంది. పాలిచ్చే ఆవులు గడ్డి మానేసి, ప్రాణాలకి ముప్పు అని తెలిసినప్పటికీ ప్లాస్టిక్ కవర్లు తింటూ పర్యావరణానికి సహకరిస్తున్నాయి. ప్లాస్టిక్ వినియోగం వద్దని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు, పాలకులు ర్యాలీలు వరకే పరిమితమవుతున్నారు, తప్ప క్షేత్రస్థాయిలో ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై ఇటువంటి నిషేధాజ్ఞలు కానరావడం లేదు తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలంటూ మండల కేంద్రంలో హడావిడిగా డబ్బాల ఫోటోలు జారీ చేశారే, తప్ప క్షేత్రస్థాయిలో తడి చెత్త పొడి చెత్త డబ్బాలు కాన రాలేదు. పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై మండల, జిల్లా స్థాయి అధికారులు, పాలకులు శ్రద్ధ వహించి ప్రజారోగ్యాన్ని కాపాడవలసిందిగా మహిళలు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.



# భానూర్ లైఫ్ స్టైల్ డ్రీమ్ హెూమ్స్ లో భారీ అవినీతి. 85 లక్షలలో గోల్మాల్

### బీడీఎల్ మాజీ కార్మిక నాయకుడు- అంబారి యాదగిరి-సొసైటీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలతో అన్యాయం

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**




పటాన్ చెరువు మండల భానురు లో ఉన్న లైఫ్ స్టైల్ డ్రీమ్ హెూమ్స్ విల్లాలలో సౌకర్యాల పనుల ఖర్చుల పేరుతో 85 లక్షలలో భారీ అవినీతి జరిగినట్లు బీడీఎల్ మాజీ కార్మిక నాయకుడు అంబారి యాదగిరి తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు బి.రాజశేఖర్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ వ్యవహరిస్తున్నారని అన్నారు. కాలనీ అభివృద్ధికి వచ్చిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎంపీపీ నిధుల విషయంలో స్పష్టత ఇవ్వాలని అంబారి యాదగిరి డిమాండ్ చేశారు. వెంటనే జనరల్ బాడీ మీటింగ్ ను ఏర్పాటు చేసి నిజానిజాలను విల్లా వాసుల ముందు ఉంచాలని అన్నారు. సమాచార హక్కు చట్టం కింద చాలా సమాచారం సేకరించామని అన్నారు.సర్వసభ్య సమావేశము ఏర్పాటు చేస్తే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. విల్లాలలో పట్టపగలు గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. అధ్యక్షుడుగా కాలనీవాసులకు భరోసా ఇవ్వలేకపోయారని అన్నారు భానూరు, నందిగామ, ఖద్గనూరు, ఘనపూర్, పాటి, బీడీఎల్ టౌన్షిప్ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. శంకర్ పల్లి నుండి పటాన్ చెరువు ప్రధాన రోడ్లు 200 ఫీట్ల వెడల్పుతో విస్తీర్ణం చేయాలని ప్రాంతాల ప్రజల డిమాండ్ ఉన్నప్పటికీ అట్టి విషయంపై రాజశేఖర్ రెడ్డి దృష్టి పెట్టకపోవడం శోచనీయమని అన్నారు. ప్రధాన రోడ్డు గుంతలమయంతో ఉండడం, వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్న విషయం తెలిసినప్పటికీ ఎటువంటి కార్యాచరణ చేయకపోవడం బాధాకర విషయం అని అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వద్ద వందల కోట్ల సిఎస్సార్ నిధులు ఉన్నాయన్న విషయం రాజశేఖర్ రెడ్డి కి తెలిసినప్పటికీ నిధులు తీసుకురావడంలో ఎటువంటి పాత్ర పోషించలేకపోతున్నారని అన్నారు.అట్టి నిధులను ప్రాంతాల అభివృద్ధికి, కాలనీల అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఆయన అవినీతిపై ఇప్పుడిప్పుడే చాలా విషయాలు బయటకు వస్తున్నాయని అందువల్ల వెంటనే జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయాలని అంటూ ఆధారాలతో ఆయన అవినీతి బాగోతం బయటపెడతానని అన్నారు. అతి తొందరలో జరిగే లైఫ్ స్టైల్ డ్రీమ్ హెూమ్స్ సొసైటీ ఎన్నికలలో ఖచ్చితంగా పోటీ చేస్తానని ఘంటాపదంగా అంబారి యాదగిరి అన్నారు. అన్నారు. కాలనీ అభివృద్ధికి వచ్చిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎంపీపీ నిధుల విషయంలో స్పష్టత ఇవ్వాలని అంబారి యాదగిరి డిమాండ్ చేశారు. వెంటనే జనరల్ బాడీ మీటింగ్ ను ఏర్పాటు చేసి నిజానిజాలను విల్లా వాసుల ముందు ఉంచాలని అన్నారు. సమాచార హక్కు చట్టం కింద చాలా సమాచారం సేకరించామని అన్నారు.సర్వసభ్య సమావేశము ఏర్పాటు చేస్తే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. విల్లాలలో పట్టపగలు గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు. అధ్యక్షుడుగా కాలనీవాసులకు భద్రత కలిగించ లేకపోయారని అన్నారు. భానూరు, నందిగామ, ఖద్గనూరు, ఘనపూర్, పాటి, బీడీఎల్ టౌన్షిప్ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. శంకర్ పల్లి నుండి పటాన్ చెరువు ప్రధాన రోడ్లు 200 ఫీట్ల వెడల్పుతో విస్తీర్ణం చేయాలని ప్రాంతాల ప్రజల డిమాండ్ ఉన్నప్పటికీ అట్టి విషయంపై రాజశేఖర్ రెడ్డి దృష్టి పెట్టకపోవడం శోచనీయమని అన్నారు.ప్రధానరోడ్డు గుంతలమయంతో ఉండడంతో వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్న విషయం తెలిసినప్పటికీ ఎటువంటి కార్యాచరణ చేయకపోవడం బాధాకర విషయం అని అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వద్ద వందల కోట్ల సిఎస్సార్ నిధులు ఉన్నాయన్న విషయం రాజశేఖర్ రెడ్డి కి తెలిసినప్పటికీ నిధులు తీసుకురావడంలో ఎటువంటి పాత్ర పోషించలేకపోతున్నారని అన్నారు.అట్టి నిధులను ప్రాంతాల అభివృద్ధికి, కాలనీల అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు అని అన్నారు. అవినీతిపై ఇప్పుడిప్పుడే చాలా విషయాలు బయటకు వస్తున్నాయని అందువల్ల వెంటనే జనరల్ బాడీ సమావేశంలో ఏర్పాటు చేయాలని అంటూ ఆధారాలతో అవినీతి బాగోతం బయటపెడతానని అన్నారు. అతి తొందరలో జరిగే లైఫ్ స్టైల్ డ్రీమ్ హెూమ్స్ సొసైటీ ఎన్నికలలో ఖచ్చితంగా పోటీ చేస్తానని ఘంటాపదంగా అంబారి యాదగిరి అన్నారు

# అఖిలపక్షంతో చట్ట బద్ధమైన రిజర్వేషన్ల అమలుకు కేంద్రాన్ని రాజ్యాంగ బద్ధంగా షెడ్యూల్ 9 లో విజ్ఞప్తి

### ఎన్నికల ప్రక్రియ నిలిపివేతకు కోర్టు స్టే ఇవ్వడం దురదృష్టకరం! కోర్టుల ద్వార రిజర్వేషన్ల అమలుకు న్యాయ పోరాటం కేంద్రంతో రాజకీయ పోరాటం చేస్తూనే ఉండాలి! - బీసీలు ఎదుగుదల చెందకుండ బీసీ వ్యతిరేకులు నాటి ప్రధాని విపి.సింగ్ ఇచ్చిన 27 శాతం, కెసిఆర్ ఇచ్చిన 34 శాతం, రేవంత్ ఇచ్చిన42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటూనే ఉండడం సరైంది కాదు! రాష్ట్ర జనాభాలో 56.36 శాతమున్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారు! బీసీల ఓట్లు కావాలెగాని రిజర్వేషన్లు ఇవ్వరా -కొండ దేవయ్య గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం తెలంగాణ రాష్ట్రం -పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్-ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం వేములవాడ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో ముఖ్య బీసీ నేతల ముఖ్య అతిథిగా కొండ దేవయ్య పటేల్ గౌరవ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం హాజరైనారు.కొండ దేవయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇకనైన అఖిలపక్షంతో,కలిసి చట్టబద్ధమైన,శాస్త్రీయమైన రిజర్వేషన్లు అమలుకు కేంద్రంతో రాజకీయ పోరాటం చేయాలని,కేంద్రాన్ని,రాష్ట్రపతిని,గవర్నర్ ను ఒప్పించి , రాజ్యాంగ బద్ధంగా షెడ్యూల్ 9లో చేర్పించుటకు కృషి చేయాలని,బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమల్లో వివిధ రాజకీయ పార్టీల నేతలు ఒకరిపై ఒకరు బురుద చల్లుకోకుండ, సమిష్టిగా, సమన్వయంతో,సమాలోచనలతో,కేంద్రంపై ఒత్తిడి పెంచి అవసరమైతే బీసీలతో, అఖిలపక్షంతో ఢిల్లీని దిగ్బంధించైన రిజర్వేషన్లు సాధించాలని కొండ దేవయ్య అన్నారు.ఎన్నికల ప్రక్రియ నిలిపివేతకు కోర్టు స్టే ఇవ్వడం దురదృష్టకరమని, తమిళనాడు తరహాలోనే ముందుకెళ్లాలని దేవయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారుపొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బీసీలు ఎదుగుదల చెందకుండా బీసీ వ్యతిరేకులు నాటి నుండి నేటి వరకు కుట్రలు పన్నుతున్నారని,1990లో బిందేశ్వరి ప్రసాద్ మండల్ కమీషన్ రిపోర్టు మేరకు దేశవ్యాప్తంగా బీసీలు 52 శాతం ఉన్నారన్న నివేదికను నాటి ప్రధాని విపి. సింగ్ కు సమర్పించగా కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో బీసీలకు 27 ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ 1990లో జీఓ తీస్తే,బీసీ వ్యతిరేకులు కోర్టులను ఆశ్రయించగా,1992 లో అమలయ్యేనని,%ఖజ=% ప్రభుత్వంలో 396 జీవో ద్వార 2018 లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే,కోర్టు ద్వార బీసీ వ్యతిరేకులు రద్దు చేయించారని,నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జీవో 9 ద్వార 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించిన సమయంలో,బీసీ వ్యతిరేకులు హైకోర్టు ద్వార ఎన్నికల నిలిపివేత చేయించారని నరేందర్ మండి పడ్డారు.బీసీ వ్యతిరేకులకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతామనీ నరేందర్ అన్నారు.ఈ సమావేశంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా నేతలు సిహెచ్.రామస్వామి గౌడ్,కుంభం రవీందర్, చేను హెలపతి, ఏట్టెం సాయి కృష్ణ, ఎంద్రాల నాగరాజు,ముద్రకోల నర్సయ్య,ముద్రాకోల గణేష్,ఆన్నారపు దేవయ్య,కె. రాములు తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో రత్నం రెస్టారెంట్!!??

### ఆర్డర్ ఇస్తే అరగంట వేచి ఉండాల్సిందే!!! కస్టమర్లను పట్టించుకోని సిబ్బంది!!! అధికారుల నిర్లక్ష్యం వినియోగదారులకు శాపం...??

**చోడవరం/ చీడికాడ. నీలగిరి వార్త ప్రతినిధి**




పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా పేరుకే పెద్ద రెస్టారెంట్.. పేరు చూసి వెళ్లారా అగచాట్లు తప్పవు... ఆర్డర్ ఇచ్చి అరగంట నుండి గంట వెయిట్ చేయాల్సిందే... సర్వర్లు సైతం నిర్లక్ష్య సమాధానం.. హంగు హార్భాటం ఉండటంతో పోటెత్తుతున్న ప్రజానీకం. ఇది ఎక్కడో అనుకుంటున్నారా అనకాపల్లి జిల్లా చోడవరం నడిబొడ్డులో ఉన్న రెస్టారెంట్.. గతంలో పెట్రోల్ బంక్ సమీపాన రత్నం రెస్టారెంట్ ఉండేది. నాణ్యతకు పెట్టింది పేరుగా రెస్టారెంట్ పేరుగాంచడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఎవరు చోడవరం వచ్చిన ఆ రెస్టారెంట్ కు వెళ్లాల్సిందే. అంటే ఎంత నాణ్యత ప్రమాణాలు పాటించగలరు ఇట్టే అర్థమవుతుంది. అయితే ప్రస్తుతం ఆ రెస్టారెంట్ ను కాస్త ముందుకు మాడుగుల రూటులోకి మార్చారు. రోడ్డు పక్కన భారీ భవంతిలోకి మార్చి టేబుల్ లు అధికంగా అమర్చి వందమంది వచ్చిన ఒకేసారి భోజనం చేసే వీలును కల్పించారు. అన్ని బాగానే ఉన్న అల్లుడి నోటిలో శని అన్న చందంగా రెస్టారెంట్ కు జనాలు పోటెత్తుతున్నప్పటికీ సరఫరా చేసే సిబ్బందిని పెంచకపోవడం, ఆర్డర్లు తీసుకునే వారిని సైతం అధికంగా నియమించకపోవడంతో రెస్టారెంట్ కు వెళ్లినవారు గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఈ ప్రాంతంలో ఉన్న పాత్రికేయులు కానీ అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో నిర్వాహకులు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుందని ఆరోపణలు లేకపోలేదు. ఈ రెస్టారెంట్ పై ఆహార భద్రత అధికారులు కానీ మండల స్థాయి అధికారులు సైతం కన్నెత్తి చూడడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఎవరు ఎలా పోతే మాకేంటి మాకు రెస్టారెంట్ వాళ్లు గౌరవిస్తున్నారా లేదా అన్నవరంలో అధికారులు వ్యవహరిస్తున్నారని అందుకే కష్టమర్లు పడుతున్న ఇబ్బందులు వారికి కనిపించడం లేదని అభిప్రాయాలు లేకపోలేదు. ఒక్కొక్క గదిలో టేబుల్లు అధికంగా పెట్టినాప్పటికీ కస్టమర్లకు సకాలంలో సర్వంచ్ చేసే విధంగా సిబ్బందిని నియమించకపోవడంతో వెళ్లిన కస్టమర్లు గంటలు తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. సరఫరా చేసే వారిని పిలిచిన సరైన సమాధానం చెప్పకపోవడం గమనార్హం. ఆర్డర్ ఇచ్చిన అనంతరం ఇచ్చిన వాటిలో కొన్ని అందించి మిగిలినవి మరో అరగంట తర్వాత తెచ్చి అందిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఒకటికి పది మార్లు పిలిస్తే గాని అనుకున్న ఆహార వస్తువులు అందడం లేదని పలువురు వినియోగదారులు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. చోడవరం పరిసర ప్రాంతాల్లో పేరుగాంచిన రెస్టారెంట్ కావడంతో ఎవరు వారిని కన్నెత్తి చూడడం లేదని అందుకే వారి ఆటలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. బయట ఇలా జరుగుతుంటే లోపల వంట చేసే చోట ఎంత పరిశుభ్రంగా ఉంటుందో ఇట్టే అర్థమవుతుంది. వీటిని పరిశీలించాల్సిన అధికారులు మామూలు మత్తులో మునిగిపోతున్నారని అభిప్రాయాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రెస్టారెంట్ ను పరిశీలించి వినియోగదారులకు ఇబ్బంది లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం ఉక్కుపాదం






## డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబు

### కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణా తరగతులు..

### ప్రమాదాల నియంత్రణ కొరకు పరిశ్రమలు కట్టుబడి ఉండాలి... ప్రతి కార్మికుని ప్రాణం ఎంతో విలువైంది.... కాపాడాల్సిన బాధ్యత యాజమాన్యాలదే....

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబుస్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) ఆధ్వర్యంలో పలు పరిశ్రమల ఉద్యోగులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పరిశ్రమలో ప్రతి కార్మికుడు భద్రత పట్ల శిక్షణ పొందేటట్లు యాజమాన్యం శిక్షణ తరగతులు నిర్వహించాలని ఈ తరగతుల వల్ల ప్రమాదాల నివారణ చాలావరకు తగ్గుతుందని ఆయన అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే నివేదికలు ముఖ్యం కాదని అన్నారు. ప్రతి పరిశ్రమ జీరో ప్రమాదాల స్థాయికి చేరినప్పుడే పరిశ్రమ 100% అభివృద్ధి సాధించినట్లు అవుతుందని ఆయన అన్నారు. భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని వారిపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన హెచ్చరించారు. ఉద్యోగుల శిక్షణ కొరకు కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ఇంటర్నెట్లో భద్రత ప్రమాణాలపై విషయాలు తెలుసుకొని సైతం క్రింది స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వచ్చని ఆయన అన్నారు.కౌన్సిల్ అఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వారిని అభినందించారు. కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు తపన్ సాహ మాట్లాడుతూ .....నాడు చిన్న వాట్సాప్ గ్రూప్ గా ప్రారంభమైన ఈ సంస్థ నేడు వేల మందితో నడుస్తుందని నిత్యం పరిశ్రమలలో ఎదుర్కొనే సమస్యల పట్ల శిక్షణ తరగతులు నిర్వహిస్తూ పారిశ్రామిక రంగాలలో చేసే ప్రతి ఉద్యోగులకు శిక్షణ లభించే విధంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. యాజమాన్యం భద్రత ప్రమాణాల విషయాలలో పూర్తిగా సహకరిస్తున్నాయని ఆయన అన్నారు. చిన్న చిన్న ఉద్యోగులతో ప్రారంభమైన ఈ సంస్థ చేసే ప్రతి శిక్షణ కార్యక్రమం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అరోబిందో %ం% ఆపిటోరియా ఫార్మా ఈ హెచ్ ఎస్ జనరల్ మేనేజర్ అమర్ కూడాల్, బివిన్%ం% బి సేఫ్టీ సిస్టమ్స్ చెన్నై రాష్ట్ర అధ్యక్షుడు బి జయ, శంకర్, గ్రాన్యూవల్స్ ఇండియా లిమిటెడ్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ మెట్లపల్లి శ్రీనివాస్,3ఎం జనరల్ మేనేజర్ ఏ సందీప్ కుమార్, వియాష్ లైఫ్ సెన్స్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాంసన్,మరియు కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) సభ్యులు ఏ సూర్య ప్రకాష్, ఈ తిరుపతి,వి రామకృష్ణ, చంద్రకాంత్, జి జగదీష్, ఏ మురళీకృష్ణ, హరిబాబు, తోపాటు సుమారు 72 పరిశ్రమల ప్రతినిధులు ఈ ఒకరోజు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వల్ల పరిశ్రమలలో క్రింది స్థాయి వారికి తెలియజేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

# జాతీయ కాంగ్రెస్ నాయకురాలు, కర్ణాటక రాష్ట్ర ఖానాపూర్ మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ అంజలీ నింబాల్కర్ ని కలిసిన

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

డీసీసీ భవన్ లో శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జాతీయ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ అంజలీ నింబాల్కర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంబంధించిన కార్యక్రమాల పట్ల డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మరియు నియోజకవర్గం ఇంచార్జ్ లు, మైనంపల్లి హనుమంత్ శ్రీ బండి రమేష్, తోటకూర వజ్రేశ్ యాదవ్, శ్రీ పరమేశ్వర్ రెడ్డి, శ్రీ కొలన్ హనుమంత్ రెడ్డి, శ్రీరంగం, భూపతి రెడ్డి, నక్క ప్రభాకర్, విజయ రెడ్డి ల తో కలిసి సమావేశంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# బౌరంపేటలో "శ్రీ అలంకార్ బోటిక్"ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట సింహపురి కాలనీ విజయచౌక్ వద్ద స్వప్న, పద్మ, సౌజన్య గార్లు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అలంకార్ బోటిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ముందుకు రావడం సమాజానికి ఆదర్శప్రాయమని, మహిళా ప్రాధాన్యత కలిగిన వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, 1వ డివిజన్ జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, సిద్దోజు సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, అలాగే కాలనీ అసోసియేషన్ సభ్యులు నరసింహరెడ్డి, రామ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# అనాధలను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిది

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

### అనాధ విద్యార్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**




సమాజంలో కన్నవారిని కోల్పోయి,అయినవారి ఆదరణ లేక అనాథలుగా మారుతున్న చిన్నారులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. శనివారం ఆయన తన తండ్రి కీర్తి శేషులు మామిడి రామయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అనాథ విద్యార్థి గృహంలో విద్యార్థుల కోసం ఆయన తన తల్లిదండ్రుల పేరిట బియ్యం, మంచినూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ,సమాజంలో తల్లిదండ్రులు లేక, అయిన వారి ఆదరణ లేక ఎంతోమంది పిల్లలు అనాథలుగా మారుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఉన్నప్పటికీ కొందరు పిల్లలను అనాథలను చేస్తున్నారని,ఇది సరైంది కాదని అన్నారు. సమాజం పట్ల సామాజిక సేవా దృక్పథం కలిగిన మార్గం రాజేష్ ఎన్నో ఏళ్లుగా అనాథ విద్యార్థుల కోసం ఆశ్రమం నడుపుతూ, ఎంతో మంది నిరుపేద అనాథ పిల్లలను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ సంస్థ ద్వారా ఎంతోమంది అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించడమే కాకుండా వారికి విద్యనందించి మంచి ప్రయోజకులను చేయడం అభినందనీయమని అన్నారు. తన తల్లిదండ్రులు కీ.శే మామిడి రామయ్య, రంగమ్మల పేరిట ఏర్పాటు చేసిన ఎంఆర్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వారి వర్ధంతుల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఇతర సందర్భాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో అనాథ పిల్లలు,వృద్ధులు, నిరుపేదలకు సేవలు చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదని, అందుకే ఇలాంటి వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మామిడి సోమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, ఎల్బీ నగర్ నియోజకవర్గం కోశాధికారి నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# మస్తానా బిల్డర్ అసోసియేషన్ కాలనీ నూతన కమిటీ సభ్యులను అభినందించిన

## బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్

**నీలగిరి ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధిలోని మస్తానా బిల్డర్ అసోసియేషన్ కాలనీ నూతన కమిటీ ఎన్నికలు ఇటీవల పూర్తయ్యాయి. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఈరోజు స్థానిక బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ పరిధిలోని వివిధ సమస్యలను వివరించారు.కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన ప్రశాంత్ రెడ్డి ని పుప్పాలభాస్కర్ శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం తమవంతు సహకారం అందిస్తామని భాస్కర్ గారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వికాస్ గారు, హితేష్ వర్మ గారు, ప్రభు కిరణ్ గారు, జోసఫ్ గారు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ దుర్గా దేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ లి

**నీలగిరి ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి 12వ వార్డు ఇందిరమ్మ కాలనీలోని నూతనంగా నిర్మించిన దుర్గాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ శివనూరి మల్లేష్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, ఆకుల బాబు, బీఆర్ఎస్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, వార్డు ప్రెసిడెంట్లు సగ్గిడి నర్సింగ్ రావు, శ్యామ్, నాయకులు రామ్, రాజేష్, పరశురామ్, మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయురాలు జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త,తాండూరు, అక్టోబర్ 11 :**

తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ సతీమణి ఉపాధ్యాయురాలు కిష్టమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆదర్శ తులసి నగర్ కట్ట మైసమ్మ ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ తరపున ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. కమిటీ తరపున ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి నరేష్, సుధాకర్ మెకానిక్ , నల్ల పాపయ్య , కే నర్సింలు ,అంజయ్య , భాస్కర్ రెడ్డి , హనుమంత్ రెడ్డి ,సంజీవరెడ్డి , మహేష్ లెక్చరర్ , ఈ కార్యక్రమంలో కుమార్ వర్మ ప్రశాంత్, అల్లుడు సురేష్, కుమారుడు రవి నాయక్, రుక్మిణీ బాయి, రాజు నాయక్, గోరి బాయి తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లా విద్యార్థుల్లో సాంకేతిక స్ఫూర్తికి రోబోటిక్స్ శిక్షణ బీజం వేసిందని

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అందించేందుకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (ఆర్ ఐ ఏ)" కార్యక్రమం వికారాబాద్ జిల్లాలో విజయవంతంగా అమలైందని అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సంగం లక్ష్మి బాయి , (బాలికలు) ఉన్నత పాఠశాల ను సందర్శించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి ప్రదర్శనలను వీక్షించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారిలో సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి కలెక్టర్ విద్యార్థులను ప్రశంసించారు.శిక్షణ ప్రగతిని సమీక్షించి వారిని మరిన్ని ఆవిష్కరణల దిశగా ముందుకు సాగమని ప్రోత్సహించారు.. జిల్లా లో 5 పాఠశాలల్లో రోబోటిక్స్ వర్క్‌షాప్‌లు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 568 మంది విద్యార్థులు (వీరిలో 453 మంది బాలికలు, 115 మంది బాలురు) ఉత్సాహంగా పాల్గొన్నారు.శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించబడగా, ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్లు అందించబడతాయని, భవిష్యత్తులో ఈ కిట్లు వారి ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంచి, నూతన ప్రాజెక్టులు రూపొందించేందుకు తోడ్పడతాయన్నారు. శిక్షణ పొందిన పాఠశాలలు: 1. జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ వికారాబాద్ – 982. జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ వికారాబాద్ – 1223. జడ్.పి.హెచ్.ఎస్ కొత్తగాడి – 974. జడ్పీహెచ్ఎస్ వికారాబాద్– 1215. సంగం లక్ష్మీబాయి టీజీ ఆర్ఎస్(జి), ఎన్నెపల్లి – 130ఈ కార్యక్రమము లో సోహం అకాడమీ వ్యవస్థాపకులు కొమరగిరి సహదేవ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జేశ్వంత్ పాఠశాల ప్రిన్సిపల్ ,మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.




# యధా విధిగా ప్రజావాణి కార్యక్రమం..

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



వివిధ సమస్యల పై ప్రజల అర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 13వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నేటొక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజ లంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రావొచ్చని తెలిపారు.

# బీసీలకు మొండి చేయిచూపిన సీఎం రేవంత్ రెడ్డిరాజీనామాచేయాలి

హైకోర్టు న్యాయవాదులు వేణుమాధవ్, కిషన్ మామిళ్లలు

స్టేతో రిజర్వేషన్ల ప్రక్రియ నిల్చిపోయే

స్థితి కల్పించిన సీఎం ద్వంద వైఖరి

ఎన్నికల్లో బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెపుతుంది

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఇంకోవైపు సీఎం రేవంత్ రెడ్డి దోబూచులాడి హైకోర్టు స్టే తో రిజర్వేషన్ల ప్రక్రియ నిలిచిపోయేటట్టు సీఎం రేవంత్ రెడ్డి ద్వంద వైఖరి అవలంబించి రెండు కోట్ల బీసీ సమాజం ముందు బొక్క బోర్ల పడ్డాడని హైకోర్టు న్యాయవాదులు వేణుమాధవ్, కిషన్ మామిళ్లలు కాంగ్రెస్ పార్టీ, సీఎంరేవంత్ రెడ్డి పై విలుచుకుపడ్డారు. ఎంతోమంది న్యాయకో విదులు, న్యాయ సలహాదారులు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉన్న బిల్లు వల్ల బీసీల 42 శాతం రిజర్వేషన్ల బిల్లు అమలు కాదని చెప్పినప్పటికీ, స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వేయించి ఎన్నికలకు వెళ్లాలి అనుకున్న సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం బెడిసి కొట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని హైకోర్టు న్యాయవాదులు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం 50% మించి ఉన్న రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో చట్టం చేసి, రాష్ట్రపతి అనుమతితో తొమ్మిదవ షెడ్యూల్లో పెడితేనే చట్టరూపం దాలుస్తుందని అన్నారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి ఢిల్లీ బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పార్లమెంటులో రిజర్వేషన్ బిల్లు



ప్రవేశపెట్టడానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ ముందుకు రావాలని ఆ దిశగా ఐక్య కార్యాచరణకు రూపుదిద్దాలని అన్నారు. తెలంగాణలో బీసీ సమాజం ముందు కాంగ్రెస్ పార్టీ ఘోర అవమానానికి గురవుతున్నదని అన్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణ బీసీ సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తారని అన్నారు.తప్పును గ్రహించి సుప్రీంకోర్టును ఆశ్రయించి రిజర్వేషన్లపై ఉన్న హైకోర్టు స్టేను తొలగించేటట్లు బీజేపీ బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కోర్టులో ఇన్వాల్వ్ కావాలని అప్పుడే ఈ మూడు పార్టీలకు తెలంగాణలో పుట్టగతులు ఉంటాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## పల్ల వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన కుకుడాల కృష్ణ

దేవరకొండ నీలగిరి వార్త



సిపిఐ జాతీయ కార్యదర్శి తెలంగాణ గా ఇటీవల నియమితులైన పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్ల వెంకట్ రెడ్డిని గా అదే గ్రామానికి చెందిన ఎమ్మెల్యేగా పనిచేసిన వెంకట్ రెడ్డి సమయంలో ఆయన గన్మెన్ గా పనిచేసిన కుకుడాల కృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి శాలువతో సన్మానించి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ పల్లా వెంకట్ రెడ్డి చిరకాలంగా పరిచయమని అతని వద్ద తాను పనిచేశానని జాతీయ సిపిఐ కార్యదర్శిగా రావడం సంతోషాన్నిచ్చిందని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో

మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు బ్లాంకెట్స్ పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు గత తొమ్మిది రోజులుగా చేపడుతున్నటువంటి మానసిక వికాసం పై అవగాహన వాకర్స్ తో కలిసి పోయేటటువంటి కార్యక్రమాలలో భాగంగా శనివారం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దేవరకొండ లయన్ నల్ల మాద నారాయణరెడ్డి, లయన్ చిలుకూరి నిరంజన్ జన్మదినాలను పురస్కరించుకొని మున్సిపాలిటీలోని 80 మంది పారిశుద్ధ్య కార్మికులకు చెదర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ నల్ల మాద నారాయణరెడ్డి, సెక్రెటరీ లకుమారపు మల్లయ్య, ట్రెజరర్ కొండూరు ఆంజనేయులు, జెడ్ సి వనం శ్రీనివాసులు, లయన్స్ సభ్యులు గాజుల రాజేష్ , చీదెళ్ళ వెంకటేశ్వర్లు, ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్, సముద్రాల ప్రభాకర్ , నీల బుచ్చయ్య ,కర్నాటి గోవర్ధన్, నారాయణ సింగ్, చిలుకూరి నిరంజన్ ,చిలుకూరి శ్రీను, నల్లగాసు సత్యనారాయణ, గోవింద కొండయ్య, జైపాల్ రెడ్డి, చిలుకూరి కాశీనాథ్,శ్రీనివాస్ రెడ్డి, శివకృష్ణ, బలరాం యాదవ్, బొడ్డుపల్లి భీష్మాచారి, జల్ల భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్ గుత్తే జవాన్లు శరత్, బొడ్డుపల్లి శ్రీకాంత్, రాములు , 80 మంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు తదితరులు




## దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సదన్ అన్న ప్రసాద భవన ప్రారంభం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి సేవాసదన్ అన్న ప్రసాద భవనం శనివారం ప్రారంభించారు. నాలుగు అంతస్తులతో లిఫ్ట్ తో నిర్మించినటువంటి భవనాన్ని పూజాధి కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం తెల్లవారుజామున శ్రీ అయ్యప్ప స్వామికి అభిషేకాలు అర్చనలు నిర్వహించగా సామూహిక వ్రతాలు యజ్ఞం హెూమం నిర్వహించారు. అనంతరం శ్రీ శివానంద స్వామీజీ ప్రవచనాలు నిర్వహించగా భవన శంకుస్థాపన నిర్వహించారు. గదుల దాతలచే ప్రారంభించగా భక్తులకు తీర్థప్రసాదులతో పాటు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు మాట్లాడుతూ దేవాలయం నిర్మాణంతో పాటు అన్నప్రసాద భవనాన్ని దాతల సహకారంతో నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి, అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, కోశాధికారి చిలువేరు శ్రీనివాసులు, పానుగంటి మల్లయ్య, నీలపాండరయ్య, ఏర్వ కృష్ణయ్య, కంచి శ్రీనివాస్, సబ్ రిజిస్టర్ ఆఫీస్ శ్రీను, ముత్యాల రవి, కేతావత్ లాలు నాయక్, బండారు కొండయ్య, అలంపల్లి నరసింహ,దొడ్డి సుధాకర్ , మోహనయ్య, మేనేజర్ గంజి శ్రీనివాస్, చేరుపల్లి యల్లయ్య జయలక్ష్మి, గంజి యాదమ్మ, శిరం దాసు కృష్ణయ్య, కర్నాటి పురుషోత్తం, గార్లపాటి ఎల్లయ్య, బెజవాడ నరేందర్, నక్క వెంకటేష్ యాదవ్, చేరిపల్లి బాలరాజు, తాడిశెట్టి గిరిధర్ ,గోవిందు కొండయ్య, కొత్త సుబ్బారావు, గున్న రామ్ రెడ్డి, సముద్రాల కృష్ణయ్య , నేలాంటి ధనయ్య , వనం చంద్రమౌళి, జగని కృష్ణయ్య, సత్యనారాయణ, వనం కృష్ణ, అమృత్ ,కార్యక్రమంలో దాతలు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై

ఈనెల 14న తెలంగాణ రాష్ట్ర బంద్!

ఎంపీ,బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

42 శాతం బీసీ రిజర్వేషన్లపై భగ్గు మంటున్న బీసీ సంఘాలు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై బీసీ సంఘాలు భగ్గుమన్నాయి. అది అన్యాయం అంటూ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఈ నెల 14న (మంగళవారం) రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు




## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జన్మదిన వేడుకలు అల్పాహారం (కిచిడి) పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నానికి మించిన దానం మరొకటి లేదని మహాలక్ష్మి మహిళా వృద్ధ ఆశ్రమ సెక్రటరీ చేరుపల్లి జయలక్ష్మి అన్నారు. పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఫాస్ట్ ప్రెసిడెంట్ చేరుపెల్లి యల్లయ్య జయలక్ష్మి దంపతుల ల ప్రథమ కుమారుడు చేరుపల్లి విజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 200 మందికి ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్స్ కు శనివారం అల్పాహారం( కిచిడి) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ సభ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొని లక్ష్యాలను సాధించాలి

ఎస్బీఐ ఆఫీసర్స్ ఐక్యతతో పని చేయాలి

ఆఫీసర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం ఎస్.రాధాకృష్ణన్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొని ఎస్బిఐ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం ఎస్.రాధాకృష్ణన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ నల్గొండ మాడ్యూల్ రీజినల్ కాన్ఫరెన్స్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆఫీసర్స్ అందరూ ఐక్యతతో పని చేసి బ్యాంక్ అభివృద్ధితో పాటు కస్టమర్లకు విలువైన సేవలు అందించాలని అన్నారు. ఆఫీసర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బ్యాంక్ నిబంధనలకు లోబడి విధులు నిర్వహిస్తూ ఆర్థిక లావాదేవీలు, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆఫీసర్స్, మేనేజ్మెంట్ మధ్య సత్సంబంధాలు, పని విధానం,బెనిఫిట్స్ , స్కిల్స్ డెవలప్మెంట్ గురించి వివరించారు. ఎస్బిఐ ఎఒ హైదరాబాద్ సర్కిల్ జనరల్ సెక్రటరీ, ప్రెసిడెంట్ లు ఆంజనేయ ప్రసాద్, హట్కర్ శంకర్ మాట్లాడుతూ ఆఫీసర్లకు ఏ సమస్య వచ్చిన యూనియన్ తరపున అండగా ఉంటామని తెలిపారు. ఆఫీసర్లు అందరూ ఐక్యతతో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ హైదరాబాద్ సర్కిల్ జిఎం సతీష్ కుమార్, డీజిఎం అండ్ సిడిఓ పంకజ్ ప్రియదర్శి, డీజిఎం ఏవో నల్లగొండ బినోద్ కుమార్ సిన్హా, రీజనల్ మేనేజర్లు బోండా అనిల్ కుమార్, బి.రాజశేఖర్, కట్ట శివకృష్ణ బాబు, కార్యక్రమ నిర్వాహకులు నల్గొండ ఏవో డీజీఎస్ శ్రామిక్, రీజనల్ సెక్రటరీలు,యూనియన్ నాయకులు,ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.




## నియమాక పత్రం అందజేత

నాంపల్లి నీలగిరి వార్త అక్టోబర్ 11:

మండలంలోని దామెర గ్రామానికి చెందిన మార్వాడి గో బ్యాక్ జెఎసి రాష్ట్ర కార్యదర్శిగా నలగొండ,మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జిగా పూదరి ధనుంజన్ ను స్టేట్ చీఫ్ డాక్టర్ పిడమర్తి రవి శనివారంఎన్నిక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం పెట్టుకొని తెలంగాణ ప్రజలకు మేలు జరిగే మార్వాడి గో బ్యాక్ జేఏసీలో ఈఅవకాశం కల్పించినటువంటిరవన్నకు ధన్యవాదాలు తెలిపారు.



## త్రాగునీరు శుభ్రంగా ఉన్నప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటారు: సెక్టర్ సూపర్వైజర్ నజీమా బేగం మహమ్మద్

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 11

మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో "సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16" వరకు పోషణ మాసం కార్యక్రమాలు భాగంగా సీడీపీఓ మమత ఆదేశాల ప్రకారం శనివారం గాంధీ నగర్ సెక్టార్ పరిధిలో షెడ్యూల్ లో భాగంగా సూపర్వైజర్ నజీమా బేగం. మహమ్మద్, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఒకసారి ఉపయోగించి, పడేసే ప్లాస్టిక్ సంచులు, వ్యర్థాలపైన పరిసర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా తల్లిపాలపై అవగాహన కల్పించడం కొరకు సమీప ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించడం జరిగింది. . అలాగే గర్భిణీ స్త్రీలు గృహ సందర్శన చేసి వారి ఇంట్లో ఉన్న పురుషులకి గర్భిణీ స్త్రీలకు ఎలాంటి సపోర్ట్ ఇవ్వాలో వివరించాలి అని చెప్పడం జరిగింది. అదేవిధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత తీసుకునే ఆహార, త్రాగునీరు శుభ్రంగా ఉన్నప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటారని తెలియచేశారు . కావున మన చుట్టూ ఉన్న పరిసరాలు వంట పాత్రలు తీసుకునే ఆహారము త్రాగే నీరు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం.మహమ్మద్ ,అంగన్వాడి టీచర్లు ఎల్లమ్మ,భారతి, వాణి, సైదమ్మ, హెల్పర్స్ రమణ, ఎల్లమ్మ, రాధ, కవిత లు, ఏఎన్ఎం మాధవి, ఆశ కార్యకర్తలు లక్ష్మీ, గీత ,గర్భిణీలు బాలింతలు, లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆప్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో మీల్స్ అండ్ వీల్స్

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అల్పాహారం పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద లైన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఫాస్ట్ ప్రెసిడెంట్ చేరుపల్లి యల్లయ్య డిసి జయలక్ష్మి ల ప్రథమ కుమారుడు చెరుపల్లి విజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని మీల్స్ అండ్ వీల్స్ అల్పాహారం కిచిడి 200 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు మాట్లాడుతూ జయలక్ష్మి లు లయన్స్ క్లబ్బులకు చేస్తున్న సేవలు వెలకట్టలేని అని పేర్కొన్నారు కుటుంబ సభ్యుల జన్మదినాలను పేదల మధ్యన జరుపుకోవడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇడం రాములు ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, జెడిసి వనం శ్రీనివాసులు, ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, చేరుపల్లి యల్లయ్య జయలక్ష్మి, వినయ్ కుమార్, పగిడిమర్రి శీనయ్య, చిలుకూరి కాశీనాథ్,సహస్ర లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రాజకీయ లబ్ధి కోసమే బీసీ వాదాన్ని వాడుకుంటున్నారు సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 11

మునగాల: 85% ఉన్న ఎస్సీ, ఎస్టీ మరియు బీసీకి స్థానిక ఎన్నికలలోనే కాకుండా అసెంబ్లీ, మరియు పార్లమెంట్ చట్టసభలలో కూడా ఇదే విధంగా రిజర్వేషన్లను కేటాయించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునగాల మండల కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలలో గందరగోళాన్ని సృష్టించే విధంగా రాజకీయ నాయకులు ఉన్నార అన్నారు., బీసీలకు కేటాయించిన 42% రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయంతో అసెంబ్లీలో 42 శాతం బీసీల రిజర్వేషన్లు అనే జీవోను పాస్ చేసి పార్లమెంటుకు పంపించినప్పటికీ , బీసీ జాతీయ నాయకుడు అని, జాతీయ అధ్యక్షుడిని అని చెప్పుకునే ఆర్.కృష్ణయ్య ప్రధానమంత్రి మోడీతో మాట్లాడి ఎందుకు పార్లమెంటులో బిల్లు పాస్ అయ్యే విధంగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశార., బీసీల పేరు చెప్పుకొని అనేక పార్టీలు మారుతూ ఎమ్మెల్యేగా,రాజ్యసభ సభ్యుడిగా పదవులు అనుభవిస్తున్నారు తప్ప బీసీల కోసం, బీసీల హక్కుల కోసం ఎలాంటి కృషి చేయడం లేదని అన్నారు. బీసీల కోసం బిజెపి నాయకులతో కొట్లాడి అయిన 42 శాతం రిజర్వేషన్ను పార్లమెంటులో ఆమోదించేలా చేయాలని లేదంటే వెంటనే రాజ్యసభకు రాజీనామా చేయాలని అన్నారు. బీసీలను అడ్డం పెట్టుకొని పదవి మీద వ్యామోహంతో వ్యవహరిస్తున్నారే తప్ప, బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన ఆయనకు లేదని, బీసీల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. బీసీ హక్కులు గాని, దేశ ప్రజల హక్కులు గాని, కార్మికుల సమస్యల హక్కులు గాని ప్రజల సమస్యలపై పోరాడే విధంగానే రాజకీయ విధానాలు ఉండాలని, అలాకాకుండా ఓట్ల రాజకీయం చేస్తున్న




ఇలాంటి వారిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నార.ఆ పార్టీ నుండి ఈ పార్టీలోకి, ఈ పార్టీ నుండి ఆ పార్టీలోకి మారుతూ పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని, కిందిస్థాయి నాయకులకు ఎమ్మెల్యేలు ఎంపీలే మారుతున్నారు మేము మారితే తప్పేంటి అని అనుకుంటున్నారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇది కాదని, దానిని మరిచి రాజకీయ నాయకులందరూ ప్రవర్తిస్తున్నారని ఆయన ఆరోపించారు . ఈకార్యక్రమంలో బచ్చలకూర స్వరాజ్యం, కొంపెల్లి వెంకటనారాయణ, మండవ వెంకటాద్రి, బచ్చలకూర మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి పార్ధివ దేహానికి నివాళులు ఆర్పించిన ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

నీలగిరి వార్త/ నాగార్జునసాగర్/ అక్టోబర్ 11

త్రిపురారం మండలం కొనతాలపల్లి గ్రామానికి చెందిన యువకుడు పగిడి రమేష్ యాదవ్ అకాల మరణం చెందడం జరిగినది అట్టి విషయాన్ని గ్రామ యువత ద్వారా తెలుసుకొని వారి గ్రామానికి వెళ్ళి పూల మాల తో పార్ధివ దేహానికి నివాళులు ఆర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన లిహై కోర్ట్ న్యాయవాది, %ూా.ఖ% ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, నియోజకవర్గ బిసి సంఘం నాయకులు గుంగుల అంజి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్,రావుల కోటేష్ యాదవ్, గంగుల లింగస్వామి, జానపాటి వేణు యాదవ్,వెంకన్న యాదవ్, మన్నెం కోటి,రాము, లక్ష్మణ్, గోవింద్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.





# మిర్యాలగూడలో వ్యభిచార గృహంపై పోలీసులు దాడి

యాక్టీవ స్కూటీ, రెండు సెల్ ఫోన్లు,ఒక గ్లామర్ బైక్, 1500 రూపాయల నగదు స్వాధీన పరుచుకున్న వన్ టౌన్ పోలీసులు

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 11

మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ వారికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు నివసిస్తున్నటువంటి రమావత్ విజయ, తన కుమారుడు రమావత్ వినోద్ రాథోడ్ లు కలిసి వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు సమాచారం రాగా, దాంతో పోలీసు వారు ఆ ఇంటి పై దాడి చేయగా ఆ తల్లి కొడుకుల తో పాటు ఒక సెక్స్ వర్కర్ /బాధిత మహిళ, ఒక విటుడు దొరికినారు. వారి వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లు ఒక యాక్టివా స్కూటీ ఒక గ్లామర్ బైక్ తో పాటు 1500 రూపాయల నగదు నాలుగు నిరోద్ ప్యాకెట్లు స్వాధీన పరుచుకోవడం జరిగినది. దీనిపై మిర్యాలగూడ 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు. పట్టణంలో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు



# వాడపల్లి పోలీసులపై వస్తున్న వార్తలు అవాస్తవం

అసత్యమైన వార్తలు వార్తాపత్రికల్లో ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్

వాడపల్లి పోలీస్ ఎస్సై, కానిస్టేబుల్ పై చర్యలు

నీలగిరి వార్త/ నల్గొండ జిల్లా బ్యూరో/ అక్టోబర్ 11



తీసుకోవాలని జిల్లా ఎస్పీని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశించినదని పలు పేపర్లలో నల్లగొండ జిల్లా సంచికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవం.దామచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన సాయి సిద్ధు అనే యువకుడు ఇటీవల యూరియా కోసం ధర్నా చేశారని వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ విచక్షణారహితంగా కొట్టారని ఆరోపిస్తూ జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు స్పందించిన మానవ హక్కుల కమిషన్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ లను వెంటనే విధుల నుంచి తొలగించాలని జిల్లా ఎస్పీ ని ఆదేశించినది అని వచ్చిన వార్త కథనంలో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.మానవ హక్కుల కమిషన్ నుంచి నాలుగు వారాల్లో సమగ్ర విచారణ చేసి నివేదిక సమర్పించమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాస్తవ విషయాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు వార్తాపత్రికల్లో ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గుండం మోహన్ రెడ్డి తమ బ్యాంకు కు ఎన్నో రకాలుగా సేవలందించారు

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా అత్యున్నత కృషి

గుండం మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు ఐసీఐసీఐ మేనేజర్

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండమోహన్ రెడ్డికి ఐసీఐసీఐ సీనియర్ మేనేజర్ బైసాని కిషోర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఐసీఐసీఐ సీనియర్ మేనేజర్ మాట్లాడుతూ గుండం మోహన్ రెడ్డి తమ బ్యాంకుకు ఎన్నో రకాలుగా సేవలందించారని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు తమ బ్యాంకు లోని జీవిత బీమా పాలసీలను చేయించడంలో గుండం మోహన్ రెడ్డి ఎంతగానో సహకరించారు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా కొత్తగా చేరిన చాలామంది ఉద్యోగులు తమ బ్యాంకులో ఖాతాదారులుగా చేర్పించడం ఐసీఐసీఐ బ్యాంక్ సిబ్బంది ఎప్పటికీ మర్చిపోలేనిదని అన్నారు. అంతకుముందు ఐసీఐసీఐ బ్యాంకు మీటింగ్ హాల్లో గుండం మోహన్ రెడ్డి తో కేక్ కట్ చేయించి బ్యాంకు సిబ్బందిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది దువ్వూరి పవన్ రెడ్డి, వసీం అహమద్, శివా నాయుడు, రామ మోహన్ రాజు, రోహిత్ రాజేష్ లు పాల్గొన్నారు



# బీసీలకు అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోము

బీసీ సంఘం ప్రధానకార్యదర్శి వల్లోజు వసంత కుమార్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 11

మునగాల:అగ్రకురాల వాళ్ళకి 7 శాతంఉన్న రిజర్వేషన్ 10 శాతం చేసిన నాడు ఏ బి సి అడ్డుకోలేదు ఈరోజు బీసీ 42 శాతం రిజర్వేషన్ అడ్డుకోవడం అనేది సహించరాని కుట్ర ఇకనైనా కుట్ర చేయటం మానుకోవాలి లేనిచో బీసీలం ఐక్యమై పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నాము మా రిజర్వేషన్ మాకు వచ్చేంతవరకు పోరాటం చేయడానికి సిద్ధముగా ఉన్నాము ఇకనైనా కుట్రలో అడ్డుకోటాలు అణగదొక్కే ప్రయత్నంలో ఉంటే తగినమూల్యం చెల్లించుకోక తప్పదు అడ్డుకోవడం మానుకోవాలి బిసి లా ఓట్లు కావాలి గాని బీసీల కు రిజర్వేషన్ వద్ద బీసీల కు అన్ని పార్టీల మద్దతు ఇవ్వాలి లేనిచో ఆ పార్టీ లా మనుగడ కష్టం,అన్నారు ఈకార్యక్రమంలో బీసీ ప్రధానకార్యదర్శి వల్లోజు వసంత కుమార్, మాట్లాడారు గడ్డం వినోద్ ఎస్ కే జానీ గారపాకుల నాగరాజు, మేడపల్లి సతీష్ గంజి వీరబాబు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 11

స్త్రీలు అని రంగాల్లో సాధికారిక సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యావికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో బాలిక దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందని మొట్టమొదట ఈ దేశంలో బాలికల పాఠశాల స్థాపించిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు. విద్యార్థిని లు నేటి సమాజ పరిస్థితులను అర్థం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని చిన్నచిన్న విషయాలకే కృంగిపోకూడదని అన్నారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ మ్యాజిక్ ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. యువశక్తి సంస్థ చైర్మన్ దారం మల్లేష్ యాదవ్ సామాజిక గీతాలను ఆలపించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల ఉమాదేవి ఉపాధ్యాయని బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ శేఖర్ మృతి ఎల్ఐసి కి తీరని లోటు

శేఖర్ కుటుంబానికి ఎల్ఐసి అండగా ఉంటుంది

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో హెచ్ జి ఏ గా పనిచేస్తున్న కామ్రేడ్ జి. శేఖర్ అకాల మరణం దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కు తీరని లోటని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాము చౌహన్, లియాఫీ జాతీయ నాయకుడు గాజుల రాజేష్ అన్నారు. శనివారం నల్లగొండలో ఆయన గుండెపోటుతో మృతి చెందారని ఆయన మృతి పట్ల చింతిస్తూ ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఆయన కుటుంబానికి ఎల్ఐసి అండగా ఉంటుందని తెలిపారు.



# కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి కి భార్యావియోగం

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యుడు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు భార్య వెంకట దుర్గ (37) అనారోగ్యంతో స్వర్గస్తులైనట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు నాయకులు, కార్మిక కర్షక నేతను పరామర్శించారు. ఈనెల 15న చోడవరం కళాశీల కళ్యాణ మండపంలో తన భార్య పెద్దకర్మను నిర్వహిం చనున్నట్లు రెడ్డిపల్లి తెలియజేశారు.

# ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ ని శాలువాతో సత్కరించి

- ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాంగ్రెస్ పార్టీ సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా హరిత కాకతీయకు విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ నవజ్యోతి పట్నాయక్ ని శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్, హన్మకొండ జిల్లాల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా అబ్జర్వర్ రెండు రోజులపాటు నాయకులు, కార్యకర్తలతో సమావేశమై అభిప్రాయ సేకరణ చేపడతారని తెలిపారు. రేపు ఉదయం 11:00 గంటల నుంచి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు..ఈ కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ , ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి , కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ఇ.వి శ్రీనివాస్ రావు, దుర్గం భాస్కర్, గాలి అనిల్ , పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్ జైస్వాల్ ఉన్నారు.



## నూతన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు కి శుభాకాంక్షలు తెలిపిన

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నాల వెంకట రమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అధికారికంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నూతన బాధ్యతలు స్వీకరించిన డా.ఎన్. గౌతమ్ రావు ని కలిసి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ వారి వెంట మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ సీతారాం నాయక్ , మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





## సౌత్ జోన్ కోకో నేషనల్ లో పాల్గొనే మహిళా పురుషుల జట్టు

క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన జంగా రాఘవరెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ ఖోఖో సంఘం ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘము ఆధ్వర్యంలో సౌత్ జోన్ ఖోఖో నేషనల్ లో పాల్గొనే తెలంగాణ మహిళా పురుషుల జట్ల ఎంపిక స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండ నందు ఈ రోజు నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్,ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిషన్ కన్వీనర్,కే కే యఫ్ ఐ సౌత్ జోన్ కమిటీ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర మరియు వరంగల్ జిల్లా ఖోఖో సంఘాల అధ్యక్షులు శ్రీ జంగా రాఘవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఖోఖో క్రీడాకారులకు అదేవిధంగా ఖోఖో అభివృద్ధికై గత 15 సంవత్సరాలనుండి మేము ఎంతో కృషి చేస్తున్నామని మీకు తగిన సౌకర్యాలు అత్యున్నత స్థాయిలో కల్పిస్తున్నామని దానికి అనుగుణంగానే దేశంలో తెలంగాణను ప్రథమ స్థానంలో నిలపాలని మీరు కూడా వ్యక్తిగతంగా ఉన్నత స్థానాలలో స్థిరపడాలని కోరారు.అదేవిధంగా రాబోయే సంవత్సరం అనగా జనవరిలో 2026 లో భారీ ఎత్తున కనివిని ఎరుగని రీతిలో కాజీపేటలో జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నాము దానిలో కూడా తెలంగాణను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు తెలంగాణ ఖో ఖో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనాతి కృష్ణమూర్తి గారు, హ్యాండ్ వాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ , హనుమకొండ జిల్లా లయన్స్ క్లబ్



అధ్యక్షులు పి సురేష్ బాబు ,పెటా టీ యస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,ఉమ్మడి వరంగల్ జిల్లా కరీంనగర్ హైదరాబాద్ నిజామాబాద్ పెద్దపల్లి జిల్లాల కార్యదర్శులు తెలంగాణ ఖో ఖో సంఘ బాధ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం బాధ్యులు తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల నుండి దాదాపుగా 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఇందులోఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రం పక్షాన కర్ణాటక రాష్ట్రంలో జరిగే దక్షిణ భారత జాతీయ స్థాయి ఖో క్రీడలలో పాల్గొంటారు.

## ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌కు అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)గా పదోన్నతి.

ముదిగొండ, అక్టోబర్ 11, నీలగిరి వార్త.

ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. అబ్దుల్ కలీక్‌కు అసిస్టెంట్ సబ్–ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)గా పదోన్నతి లభించింది. ప్రమోషన్ వచ్చిన తర్వాత, ఆయన అదే ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో కొత్త ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అబ్దుల్ కలీక్ మాట్లాడుతూ, సీఐ మురళి దగ్గర పనిచేసే అవకాశం రావడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ పదోన్నతి పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తనను నమ్మి ఈ పదోన్నతి కల్పించిన ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.అబ్దుల్ కలీక్‌కు పోలీస్ సిబ్బంది, సహచరులు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మరింత ఉత్తమంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ ప్రమోషన్ ద్వారా పోలీస్ స్టేషన్లో మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశిస్తున్నారు.




## బాలికలదే భవిష్యత్తు ఆకాశమే హద్దుగా ఎదగాలి : ఇందిర

ముదిగొండ, అక్టోబర్ 11, నీలగిరి వార్త.

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిణి ఇందిర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్తు మొత్తం బాలికలదేనని, అందుకే వారు తమ ప్రతిభను, అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని పిలుపునిచ్చారు. బాలికల హక్కులను రక్షించడానికి, లింగ వివక్షతను తగ్గించడానికి ఐక్యరాజ్య సమితి 2012 నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటోందని గుర్తుచేశారు.యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ కోఆర్డినేటర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, బాలికల రక్షణ, బాల్యవివాహాల నివారణ, బాలలపై దాడులు, అక్రమ రవాణా వంటి అంశాలపై అవగాహన పెంచేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లయితే వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీస్ డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే అన్ని మత పెద్దలు ı పూజారి నల్లాన్ చక్రవర్తుల కార్తీక చార్యులు, పాస్టర్ డేవిడ్ రాజ్, ఖాజీ అబ్దుల్లా ı పాల్గొని, బాల్యవివాహాలను ఏ మతం కూడా ప్రోత్సహించదని, తాము బాల్యవివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమం చివరలో ప్రత్యేక అధికారిణి ఇందిర, కమిటీ చైర్పర్సన్‌ను మత పెద్దలు శాలువా, బొకేతో సత్కరించారు.ఈ వేడుకలో ఎయిడ్ సంస్థ సభ్యులు రామదాసు, రవిచంద్ర, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి పరామర్శ

కాంతమ్మ చిత్రపటానికి పూలమాలతోనివాళులర్పించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క ఆత్మీయ పరామర్శ ఈ కార్యక్రమం లో వారితో కలిసి పాల్గొన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి .నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మృతి చెందగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీతక్క హన్మకొండలోని వారి నివాసానికి వెళ్లి సంతాపం తెలిపారు..ఈ సందర్భంగా కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి.ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని వారికి ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని కాంతమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.



## మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన

కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో గల మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల వసతి సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న భోజనం, తరగతుల నిర్వహణ, హాజరు పట్టికలు, విద్యా ప్రమాణాలు, శుభ్రత వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు. వసతి గదులు, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్ల పరిస్థితులు గురించి అడిగి వివరాలు తీసుకున్నారు.విద్యార్థులకు మంచి భోజనాన్ని వంట సరుకులను ఎప్పటికప్పుడు పండ్లు కూరగాయలు తాజాగా ఉండాలి వంటగది ఆయిల్ పప్పు వంటకు సంబంధించినవి నాణ్యతను ఉండేలా చూడాలని అన్నారు.భోజన నాణ్యతను పరిశీలించి ప్రతిరోజుమెనూ కచ్చితంగా పాటించాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు.వసతి గృహంలో అమర్చిన ఫిర్యాదుల పెట్టెను తెరచి ఫిర్యాదులను పరిశీలించారు.సైన్స్ ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరగా వెంటనే ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండుటకు చదువుతోపాటు క్రీడలు కూడా ఆడాలని, విద్యార్థుల కొరకు బాస్కెట్బాల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు తాహసిల్దార్, ప్రిన్సిపాల్,సిబ్బంది తదితరులు ఉన్నారు.



## పుస్తకావిష్కరణ సభ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కొత్తకోట శ్రీనివాస రెడ్డి ఐపీఎస్, డీజీపీ రిటైర్డ్ తెలంగాణ రాష్ట్రం రచించిన "పుంజు తోక" కవితా సంపుటి ఆవిష్కరణ సభ ఆదివారం వాగ్దేవి కళాశాల ఆడిటరియంలో జరుగుతుంది. పుస్తకాన్ని సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్, కమీషనర్ అఫ్ పోలీస్, వరంగల్ ఆవిష్కరిస్తారు.అంపశయ్య నవీన్ సభా ధ్యక్షులుగా వ్యవహరిస్తారు. పుస్తకా పరిచయాన్ని ఆచార్య బన్న ఐలయ్య , నాగిళ్ళ రామశాస్త్రి చేస్తారు. పుస్తక రచయిత గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్పీగా పని చేశారు. వరంగల్ పట్టణం లోని సాహితీ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రీనివాస రెడ్డి ఇక్కడ తన పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడానికి నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మిత్రమండలి వారు నిర్వహిస్తున్నారు. నగరంలో ఉన్న పలు సాహితీ సంస్థలు తమ సంఘీభావాన్ని తెలియచేసాయి. సాహితీ ప్రియులు, సాహితీ వేత్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిత్రమండలి కన్వీనర్ శ్రీ వి. ఆర్. విద్యార్థి విజ్ఞప్తి చేస్తున్నారు.


ఆహ్వానము
తేది. 12-10-2025 ఆదివారం ఉ॥ 10-00 గం॥లకు
శ్రీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి IPS (విశ్రాంత డి.జి.పి.) రచించిన
"పుంజుతోక" (కవితా సంకలనం)
పుస్తక ఆవిష్కరణ కార్యక్రమము
సభాధ్యక్షులు : డా॥ అంపశయ్య నవీన్
కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత
పుస్తకావిష్కర్త : శ్రీ సన్‌ప్రీత్ సింగ్ IPS
కమీషనర్ ఆఫ్ పోలీస్, వరంగల్
సభా ప్రారంభకులు : శ్రీ వి.ఆర్. విద్యార్థి
కన్వీనర్, మిత్రమండలి
వక్తలు : ఆచార్య బన్న అయిలయ్య
విశ్రాంత ఆచార్యులు, కాకతీయ విశ్వవిద్యాలయం
శ్రీ నాగిళ్ళ రామశాస్త్రి
అధ్యక్షులు, కాళోజి ఫౌండేషన్
రచయిత స్పందన : శ్రీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి IPS
వందన సమర్పణ : శ్రీ మల్యాల మనోహర్‌రావు
కార్యదర్శి, సహృదయ సాహితీ సాంస్కృతిక సంస్థ
వేదిక :
వాగ్దేవి కాలేజి ఆడిటోరియం
నయీంనగర్, హనుమకొండ.
ఈ కార్యక్రమానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నాము.
ఆహ్వానించువారు :
మిత్రమండలి, హనుమకొండ

## వరంగల్ కాంగ్రెస్ లో ముసలం

ఇంచార్జ్ మంత్రి పొంగులేటిపై ఖర్గేకు ఫిర్యాదు చేసిన కొండా మురళి.

మేడారం పనులను సొంత కంపెనీకి ఇప్పించుకుంటున్నారని విమర్శ.

సోనియా, రాహుల్ గాంధీలతో పాటు మీనాక్షి నటరాజన్‌లకు ఫిర్యాదు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి మేడారం పనులను ఇప్పించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు కూడా కొండా మురళి ఫిర్యాదు చేశారు.ఈ విషయంలో అధిష్ఠానం నుంచి తమకు సానుకూల స్పందన వచ్చిందని కొండా మురళి తెలిపారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.వచ్చే ఏడాది మేడారం జాతరను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అయితే మేడారం టెండర్ల వ్యవహారంలో పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకుంటున్నారని కొండా మురళి భార్య, మంత్రి కొండా సురేఖ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వ్యవహారాన్ని ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.

## రామన్నపేట బొడ్రాయి ఎనిమిదవ వార్షికోత్సవంలో పాల్గొన్న

నగర మేయర్ గుండు సుధారాణి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రామన్నపేట పాపయ్యపేట లో భూలక్ష్మి శ్రీ లక్ష్మీ పోతరాజు సహిత బొడ్రాయి గ్రామ దేవతల శనివారం 8 వ వార్షిక మహోత్సవం, బోనాల కార్యక్రమం సందర్భం గా రామన్నపేట లో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర మేయర్ గుండు సుధారాణి ఈ సందర్భంగా నిర్వహించిన హోమం పూర్ణాహుతి కార్యక్రమం లో పాల్గొని భక్తులకు ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ అడువాల గిరిధర్ భద్రకాళి ఆలయ ధర్మ కర్త ఓరుగంటి పూర్ణ వద్నాల నరేందర్ హరినాథ్ వెంకటేశ్వర్లు గొల్ల రాజయ్య పూజారి కుమార స్వామి లోకేష్ రుద్ర శ్రీను తాళ్ళపెల్లి సంతోష్ ముప్పు సతీష్ ఆర్ పి లు బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించిన.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవల అనారోగ్యంతో మరణించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ చిత్రపటానికి శనివారం హన్మకొండ లోని వారి నివాసంలో పూలమాలవేసి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బీసీ సంఘాలు కుల సంఘాలు ప్రజాసంఘాల సమావేశం

ఈనెల 14న బంధు పిలుపు విజయవంతం చేయాలని.

బి.సి. రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే ఎలక్షన్ కు వెళ్లాలి.

ఆడెపు రవీందర్ వర్తక సంఘం అధ్యక్షులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఆడెపు రవీందర్ వర్తక సంఘం అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 ఏండ్లు కావస్తున్నపటికీ మెజార్టీ సమాజమైన బి.సి లకు రాజకీయ రంగంలో, పాలనలో వాటా లేకపోవడం దుర్మార్గం. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బి.సి వాటా కోసం గత 70 ఏండ్లుగా బి.సి నాయకులు, బి.సి సమాజం పోరాటం చేస్తూనే ఉన్నారు. కాకా కలేల్కర్ కమీషన్ మొదలుకొని కామారెడ్డి డిక్లరేషన్ అమలు వరకు ఎన్నో పోరాటాలు చేశారు. కుల జనగణన చేయాలని, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని, చట్టసభల్లో వాటా కోసం నిరహార దీక్షలు, పాదయాత్రలు చేసిన ఆధిపత్య పాలకుల్లో చలనం లేదు. మండల్ కమీషన్ అమలుకు వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేసిన ఆధిపత్య వర్గాల వారు మళ్లీ 42 % రిజర్వేషన్ గురించి కూడా కోర్టుకు వెళ్లారు తెలంగాణ రాష్ట్రం బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా కూడా కేసుల వేసి అడ్డుకుంటున్నారు ఆధిపత్య వర్గాల వారికి మేలు చేసే ఈ డబ్ల్యూ ఎస్ లాంటి చట్టాలను రాత్రికి రాత్రే తీసుకొచ్చే ఆధిపత్య పాలకవర్గాలు బి.సి రిజర్వేషన్ల కోసం మాత్రం చట్టం చేయడం లేదు. బి.సి ల ఓట్లతో గద్దెనెక్కుతున్న పాలకులు బి.సి లకు వాటా ఇవ్వడానికి మాత్రం అడ్డుకాలు వేస్తున్నారు. పాలకులకు తోడు న్యాయ వ్యవస్థలో ఉన్న ఉన్నత న్యాయమూర్తులు కూడా కుంటి సాకులు చెపుతూ బి.సి లకు వ్యతిరేకంగా తీర్పులు ఇస్తున్నారు. పాలకులు ఆధిపత్య వర్గాల వారే, . కాకా కలేల్కర్ నుండి కామారెడ్డి వరకు బి.సి లకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయనే విషయాన్ని బి.సి సమాజం గుర్తించాల్సిన అవసరముంది. కాబట్టి ఆర్ కృష్ణ అన్న పిలుపుమేరకు 14వ తారీఖు నాడు బందును పిలుపునివ్వడం జరిగింది అత్యవసర సేవలు తప్పించి అన్ని కాలేజీలు స్కూలు కార్యాలయాలు బందు స్వచ్ఛందంగా ప్రకటించాలని కోరుతున్నాం తెలిపారు.

# “పర్ణశాలల పండుగ” 4వ మహోత్సవము

“యాషువ మెస్సీయ” (క్రీస్తు) జన్మదినమే ‘పర్ణశాలల పండుగ’

ప్రవక్తలు, మెస్సీయ (యేసుక్రీస్తు), శిష్యులు, అపోస్తులలు ‘పర్ణశాలల పండుగ’ను ఆచరించారు‘పర్ణశాలల పండుగ’ను తప్పక ఆచరించాలి

యావె సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్

ఖమ్మం, నీలగిరి వార్త అక్టోబర్ 11 :



లోక పాప పరిహారార్థమై, పాపులను రక్షించుటకొరకే యాషువ మెస్సీయ (యేసుక్రీస్తు) ఈ లోకములో జన్మించెను. ఆయన జన్మదినమే “పర్ణశాలల పండుగ” ఇది వెయ్యేండ్ల మహోత్సవము అని యావె సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. యాషువ మెస్సీయ జన్మదినాన్ని పురస్కరించుకుని 8 రోజుల పర్ణశాలల మహోత్సవాలలో భాగంగా ఖమ్మం నగరంలోని రమణగుట్టలో యావె సమాజ ప్రార్థనా మందిరంలో “4వ రోజు పర్ణశాలల పండుగ” మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రత్నపాల్ లు మాట్లాడుతూ.. పాప పరిహారార్థమై మానవులు చేసిన పాపాలను తొలగించి, సత్యమును గూర్చి సాక్ష్య మిచ్చుటకే యాషువ మెస్సీయ ఈ లోకములో జన్మించెనని తెలిపారు. ఆయన జన్మదినాన్ని గుర్తుచేసుకొని ఆచరించడమే “పర్ణశాలల పండుగ పరమార్థం” అన్నారు. నమ్మినవారు ధన్యులు. వారిదే పరలోక రాజ్యం అన్నారు. ఈ పర్ణశాలల పండుగ గూర్చి పరిశుద్ధ గ్రంథంలోని బైబిల్ క్యాలెండర్ 7వ నెల ఏతనీము 15వ తేదీన పుట్టాడని, దానినే పర్ణశాలల పండుగ అంటారని తెలిపారు. బైబిలంతటిలో ప్రవక్తలు, యాషువ మెస్సీయ, శిష్యులు, అపోస్తులలుతో పాటు బైబిల్ జ్ఞానమెరిగిన ఈ లోక జనులు పండుగను అనుసరిస్తూ ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. ఇది 8 దినముల ఉత్సవముతో కూడిన పర్ణశాలల పండుగని, ఇది ఎలోహిం ప్రజలైన ఇశ్రాయేలీయుల ఆచారమన్నారు. పర్ణశాలల పండుగ గూర్చి బైబిల్ అంతటిలో 359 సార్లు గొప్పగా వ్రాయబడిందని, ఇది సెప్టెంబర్-అక్టోబర్లో వచ్చే పౌర్ణమికి దగ్గరగా ఉంటుందని తెలిపారు. పర్ణశాలల మహోత్సవాలలో ధర్మశాస్త్రములోని 613 ఆజ్ఞలను 8 రోజులలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన గొప్ప పండుగన్నారు. బైబిల్ పండుగలు, (సబ్బాత్) విశ్రాంతిదినం, నెలపొడుపు దినం, ధర్మశాస్త్రమును అనుసరించేవారే పరలోక రాజ్యానికి వారసులని స్పష్టం చేశారు. ధర్మశాస్త్రము కొట్టివేయబడలేదు, సబ్బాత్ నిజమైన ఆరాధన అని తెలియజేశారు. 1యోహాను 3:4 ప్రకారం ‘ధర్మశాస్త్రము(ఆజ్ఞ) అతిక్రమమే పాపము. పాపము వలన వచ్చు జీతం మరణము’ అన్నారు. ధర్మశాస్త్రమును అనుసరించే ఈ పండుగను ఆచరించాలన్నారు. పర్ణశాలల పండుగ(సుక్కోతు) పాత నిబంధన లేవియాకాండం 23:34, అలాగే జెకర్యా 14:18 ప్రకారం పర్ణశాల పండుగ ఆచరించుటకై రాని అన్యజనులకు, తాను నియమించిన తెగులుతో యావె వారిని మొత్తును అన్నారు. కొత్త నిబంధన యోహాను 7:2,8, ప్రకటన 1:3, 22:14లో పర్ణశాల పండుగ గురించి వ్రాయబడిందన్నారు. పరలోక రాజ్యం చాలా దగ్గరగా ఉందని దానికోసం సిద్ధపడాలన్నారు. కానీ కొందరు బైబిల్ లో లేని పండుగలు, దినాలు, సంఘాలను సృష్టించి, మానవ కల్పిత ఆచారాలను గ్రహించక అబద్దబోదను ఆచరిస్తున్నారని, ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ ను ప్రామాణికంగా తీసుకొని హీబ్రు, గ్రీకు, ఆంగ్లం, తెలుగు భాషలు, చరిత్ర పుస్తకాలలో శాస్త్రీయంగా, క్షేత్రస్థాయిలో, నిశిత పరిశీలన చేసి భయభక్తులతో ‘సత్యమైన వాక్యాన్ని’ గ్రహించి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. పండుగలో విశ్వాసులు, యువకులు, చిన్నారులు భక్తి శ్రద్దలతో పాటలు పాడి పరమతండ్రిని కొనియాడారు. అనంతరం సువార్త సహకారులు, సంఘ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ పర్ణశాలల పండుగ మహోత్సవంలో మోదుగు మోసే, బాసిపొంగు ప్రసాద్, అంబోజి ఐజక్, కొరకొప్పుల దేవిడ్, వంగూరి ఏలీయా, జిల్లా యోసేపు, జితేందర్, మోదుగు హానోకు, కొరకొప్పుల సునీత, జిల్లా ఉమారాణి, రూతు, స్వరూప, సుజాత, ప్రభావతి, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డ

- బి ఆర్ ఎస్ ఎంపీ రవిచంద్ర.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రిజర్వేషన్స్ పెంపుదలపై బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు స్థానిక సంస్థలు , విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు చేస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఊదరగొట్టి,ఆ తర్వాత అధికారం చేపట్టాక ద్రోహం తలపెట్టిందని,మోసం చేస్తున్నదని ఎంపీ రవిచంద్ర ఘాటుగా విమర్శించారు. రేవంత్ రెడ్డి కామారెడ్డి బహిరంగ సభలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేత ఆర్భాటంగా డిక్లరేషన్ విడుదల చేసి,ఆ తర్వాత కాంగ్రెస్ అధినేత రాహూల్ గాంధీతో పలుమార్లు చెప్పించి నమ్మించి వెనుకబడిన వర్గాల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చారన్నారు తెలంగాణ భవన్ లో శనివారం తనను కలిసిన పలు యూట్యూబ్ ఛానెల్స్ ప్రతినిధులకు ఎంపీ రవిచంద్ర ప్రత్యేక ఇంటర్వ్యూలిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బీసీ రిజర్వేషన్స్ పెంపుదల ఆషామాషీ వ్యవహారం కాదని పార్లమెంటులో చట్టం అయ్యాక రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చిన తర్వాతే అమలు సాధ్యపడుతుందని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా స్పష్టంగా చెబుతున్నదన్నారు బీఆర్ఎస్ రిజర్వేషన్స్ పెంపుదలకు తమ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు మొదటి నుంచి సానుకూలమని ఎంపీ రవిచంద్ర తెలిపారు. చట్టసభలలో మహిళలు, బీసీలకు 33% చొప్పున రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ 2014 జూన్ 14వతేదీన కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేయించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.బీసీ రిజర్వేషన్స్ బిల్లులను రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భాలలో తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చిందన్నారు.అయితే”ఆపరేషన్ సక్సెస్ - పేషెంట్ డెడ్”అనే చందంగా అధికార పక్షం వ్యవహారం ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పులిపై స్వారీ చేస్తున్నారని,ఇక కిందకు దిగడం అంత తేలిక కాదని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ నాయకులు ఎన్నికలలో ఏ విధంగానైనా గెల్వాలనే కుయుక్తులు,కాంక్షతో అలవికాని హామీలెన్నో ఇచ్చి, ఇప్పుడు వాటిని అమలు చేయలేక “డైవర్షన్ పాలిటిక్స్”కు పాల్పడుతున్నారని ఎంపీ వద్దిరాజు నిశితంగా దుయ్యబట్టారు.స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేజన్స్ కల్పించే విషయంలో రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని, అందుకోసం నిబద్ధతతో పని చేయడం లేదని ఎంపీ రవిచంద్ర అన్నారు.బీసీ రిజర్వేషన్స్ పెంపుదల గురించి 90వ దశకంలో తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన జయలలిత చేసిన కృషి అభినందనీయమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కాంగ్రెస్ సొంతంగా 100 మంది,ఆ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమికి 250 మందికి పైగా ఎంపీలు ఉన్నారని, రాహూల్ గాంధీ కేంద్రంపై ఒత్తిడి పెంచడం ద్వారా పార్లమెంటులో బిల్లు పెట్టించి ఆమోదింపజేయవచ్చని వివరించారు.బీసీలకు మంచి జరగాలనే,మేలు చేయాలనే ఆలోచన,సంకల్పం కాంగ్రెస్ నాయకులకు ఇసుమంత కూడా లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన చెందారు.గల్లీ వదిలి ఢిల్లీ బాట పట్టి పోరాడితేనే, రాహూల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్రమోడీపై వత్తిడి పెంచడం వల్లనే రిజర్వేషన్స్ చట్టం బద్ధం కావడం, అమలులోకి రావడం సాధ్యమవుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.పలుమార్లు ఇచ్చిన హామీ మేరకు 42% రిజర్వేషన్స్ పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని ఎంపీ వద్దిరాజు అధికార పక్షాన్ని హెచ్చరించారు.

# నటరాజ కళా కృష్ణ నిత్య జ్యోతి అకాడమీ ఆధ్వర్యంలో

ఏవివి ఉన్నత పాఠశాల లో పేరిణి నాట్య

కళ ఉచిత శిక్షణ శిబిరం 2025.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



స్థానిక ఏవివి ఉన్నత పాఠశాల -వరంగల్ లో నటరాజ కళా కృష్ణ నృత్య జ్యోతి అకాడమీ ప్రధాన కార్యదర్శి గజ్జెల నవ్యజ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో “పేరిణి నాట్యకళ ఉచిత శిక్షణా శిబిరం-2025” ఏ వి ప్రాంగణంలో ప్రారంబించడం జరిగింది. ఈ నాట్య శిక్షణ కార్యక్రమాన్ని ఏ వి వి హై స్కూల్ ప్రిన్సిపల్ ఏ బుజంధర్ రెడ్డి శిక్షణ ప్రారంభిస్తూ మాట్లాడుతూ పేరిని నాట్యాచార్యుడు రంజిత్ కుమార్ మా విద్యార్థి మా కళాశాల పేద విద్యార్థులకు ఉచితంగా పేరిణి నాట్యంలో శిక్షణ ఇవ్వడం మాకు ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు. అనంతరం రంజిత్ కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు నటరాజ స్వామికి పూజ చేసి ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి అధ్యాపకులు వాసుదేవ్, కె. సునీల్,మరియు పేరిణి నాట్యంలో శిక్షణను అందించే యువ అధ్యాపకులు కుమారి బండారి వైష్ణవి, కుమారి పల్నాటి శ్రీజ, శ్రీ తోడెంగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. 15 రోజుల ఈ శిక్షణ శిబిరంలో 60 మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారు.

# ముదిగొండ మండలంలోని చిన్న ఆలయాలకు మంచి రోజులు

ముదిగొండ, అక్టోబర్ 11, నీలగిరి వార్త.



ముదిగొండ మండలంలోని చిన్న దేవాలయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంచి రోజులొచ్చాయి. ఈ విషయాన్ని మాజీ జెడ్పీటీసీ మందడపు నాగేశ్వరరావు మరియు ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు ఉసికెల రమేష్ తెలియజేశారు.మండల కేంద్రమైన ముదిగొండతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న చిన్న గుళ్ళకు కూడా ప్రభుత్వం అండగా నిలవడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు.ముఖ్యంగా, మండల కేంద్రంలోని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న శ్రీ పెద్ద గుట్ట భక్త ఆంజనేయ స్వామి దేవాలయాన్ని ‘ధూప, దీప, నైవేద్యం’ పథకానికి ఎంపిక చేశారు. దీనికి కారణమైన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు చెప్పారు.వారు మాట్లాడుతూ, చిన్న దేవాలయాల్లో రోజూ పూజలు, ఆరాధనలు జరిగితే హిందూ ధర్మ ప్రచారం పెరుగుతుందని, ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ ‘ధూప, దీప, నైవేద్యం’ పథకం వల్ల చిన్న గుళ్ళు బాగుపడటమే కాకుండా, అర్చకులకు కూడా మంచి ఉపాధి లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అన్ని దేవాలయాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, ఆలయ అర్చకులు కొమ్ము సుందరం కూడా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్లు కందిమల్ల వీరబాబు, మల్లెల అజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు మందడపు ఉపేందర్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు బురుగు శ్రీను, సేవా దళ్ ప్రధాన కార్యదర్శి కొమ్ము నర్సింహారావు, గ్రామ నాయకులు మల్లెల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి మౌళిక వసతుల కల్పన

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్11:

అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 42వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ సాధారణ, టియుఎఫ్ఐడిసి నిధులు 92 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ సైడ్ డ్రైన్ లు, వాటర్ సప్లై పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, భవిష్యత్తుకు అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. విద్యార్థులకు మైరుగైన విద్య అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, బెస్ట్ అవెలెబుల్ స్కూల్ విద్యార్థులు, ఫీజు రిఅంబర్స్ మెంట్ సమస్యలను మంత్రి వర్గ క్యాబినెట్ లో చర్చించామని, గత ప్రభుత్వం చేసిన బకాయిల వలన ఈ ప్రభుత్వం పెద్ద మొత్తంలో అప్పులు చెల్లించవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నిధులు విడుదల చేస్తారని అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, స్థానిక కార్పోరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరిరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ గా లయన్ వెంకటేశ్వర్ రావు

అవార్డ్ అందుకున్న

బిర్లా ఓపెనమైండ్స్ డైరెక్టర్ అండ్ చైర్మన్

వెంకటేశ్వర్ రావు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



సామాజికవేత్త లయన్ నడివెల్లి వెంకటేశ్వ రావుకు ఎడ్యుకేషన్ ఐకాన్ ఆఫ్ 2025 అవార్డు వరించింది. విద్యా రంగంలో సేవలందిస్తూ ఉత్తమ పౌరులను తీర్చిదిద్దుతున్న నిర్వాహకులను ప్రోత్సహించటంలో భాగంగా యూనివర్సల్ మెంటర్స్ అసోసియేషన్ అనే సంస్థ ప్రతీ సంవత్సరం దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల ప్రతినిదుల ప్రతిభను గుర్తించి అవార్డులను ప్రధానం చేస్తుంది. అందులో భాగంగా 24వ ఎడ్యూ లీడర్స్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ కార్యక్రమాన్ని శనివారం. హైదరాబాద్ సోమాజిగూడలోని హోటల్ పార్క్ నిర్వహించారు. 2025 సంవత్సరానికి గాను ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డ్ వరంగల్ నగరంలోని బిర్లా ఓపెన్మైండ్స్ పాఠశాల డైరెక్టర్ నడివెల్లి వెంకటేశ్వర్ రావుకు వరించింది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్లో జరిగిన ఎడ్యు లీడర్స్ సమ్మిట్ కార్యక్రమంలో భాగంగా సంస్థ ప్రతినిదులు వెంకటేశ్వర్ రావుకు అవార్డు అందించి. అభినందించారు. భారతదేశంలోని ప్రముఖ స్కూల్ లీడర్స్, విద్యా సంస్థల నిర్వహకులను కలిపి భాగస్వామ్యం చేయటం, సాంకేతికతతో కూడిన బోదనా పద్ధతులను బదిలీ చేసుకోవటం మెరుగైన శిక్షణను అందించటం కొరకు ఈ సంస్థ పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు. విద్యా రంగంలో వెంకటేశ్వర్ రావు చేస్తున్న కృషిని, ప్రణాళికకపరమైన కార్యదీక్షను గుర్తించి అవార్డ్ ప్రధానం చేసినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సం ఘం అధ్యక్షులుగా ఉన్న బిర్లా ఓపెన్మైండ్స్ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్ రావును ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రముఖులు అభినందించారు. అవార్డు రావటం పట్ల సంతోషం వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

# బిజేపితోనే గ్రామాల అభివృద్ధి

## కన్నాపూర్ లో బోరుబావి ప్రారంభించినారు

## బిజెపి మండల అధ్యక్షులు ఎనుగుల అనిల్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**



గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయబడు తున్నా యని బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ అన్నారు. శనివారం శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో తన ఎంపీ నిధుల నుండి వేసిన బోరుబావుల ప్రారంభం సందర్భంగా ఎను గుల అనిల్ మాట్లాడుతూ కన్నాపూర్ గ్రామ స్తులు కోరగానే స్పందించిన కేంద్రమంత్రి బోరుబావిని వేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామా ప్రజలు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కి, బిజెపి మండలాధ్యక్షుడు ఏనుగుల అనిల్ కు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రెడ్డి నరేందర్.నాయకులు కొయ్యడ అశోక్, మందడి జగ్గారెడ్డి, దాసరి సంపత్, ఎల్కపెల్లి సంపత్, జానపట్ల రాజిరెడ్డి . వీరార్జున్ . దాసరి సంపత్.జాలి రమణారెడ్డి నాంపెల్లి రవి, రాజిరెడ్డి.మాజీ ఉపసర్పంచ్ మల్లేశం. ముదిరాజ్ సంఘం నాయకులు నూనె పోశయ్య. భూమయ్య . సత్యనారాయణ.లతోపాటు బిజేపి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మహిళా కాంగ్రెస్ 29 వ డివిజన్ అధ్యక్షురాలుగా రోళ్ల స్వప్న నియామకం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్తబీ**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలను రాజకీయంగా ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తూ.. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో నూతన నియామకాలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి సారథ్యంలో పట్టణంలోని స్థానిక 29 వ డివిజన్ అధ్యక్షురాలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రోళ్ల స్వప్న నియమిస్తున్నట్లు మహిళా కాంగ్రెస్ కరీంనగర్ పట్టణ అధ్యక్షురాలు యెన్నం రజిత రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్బంగా తన నియమానికి సహకరించిన కాంగ్రెస్ పెద్దలందరికి రోళ్ల స్వప్న కృతజ్ఞతలు తెలియజేసారు.




# వేములవాడలో కొండచిలువలను బంధించిన స్నేక్ క్యాచర్ జగదీశ్

## ?కొండచిలువలను పట్టి దూర ప్రాంతంలో వదిలిన జగదీష్‌ను సన్మానించిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

?వేములవాడ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుల నుంచి కొండచిలువలు జనావాసాల్లోకి వచ్చాయి. ముఖ్యంగా బైపాస్ రోడ్డు, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయ సమీపంలో ఈ కొండచిలువలు తిరుగుతుండటంతో స్థానికులు భక్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు ?ప్రజల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన స్థానిక స్నేక్ క్యాచర్ మాదాసు జగదీష్ తన చాకచక్యం అనుభవంతో ఆ కొండచిలువలను సురక్షితంగా పట్టుకున్నారు. ఎటువంటి హాని జరగకుండా వాటిని దూర ప్రాంతంలోని అడవిలో వదిలిపెట్టి, పట్టణ ప్రజలకు ఉపశమనం కలిగించారు ?మాదాసు జగదీష్ సాహసం, సకాలంలో స్పందించి ప్రజల భయాన్ని పోగొట్టిన తీరును స్థానిక ఏఎస్పీ శేషాద్రి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాదాసు జగదీష్‌ను తన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ?ప్రకృతి విపత్తుల సమయంలో అడవి జంతువులు జనావాసాల్లోకి రావడం సహజమని వాటిని హింసించకుండా పట్టుకుని సురక్షితంగా అడవిలో వదిలిపెట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రి రెడ్డి పేర్కొన్నారు. భయపడకుండా వన్యప్రాణులకు హాని తలపెట్టకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాదాసు జగదీష్ సేవలను స్థానిక ప్రజలు కొనియాడారు ఇచ్చట సీఐ లు వీరప్రసాద్ ట్రాఫిక్ ఏస్ ఐ సముద్రాల రాజు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# భీమేశ్వర స్వామి ఆలయంలో కోడెమొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయానికి పల్లకి సేవలో ఊరేగింపు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా, రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయానికి పల్లకి సేవలో ఊరేగింపుగా ఆలయ అధికారులు, అర్చకులు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో లాంఛనంగా ఆర్జిత సేవలు ప్రారంభమయ్యాయి. నిత్యాన్నదాన సత్రం పై అంతస్తులో నేటి నుండి నిత్య కళ్యాణ సేవలు ప్రారంభమయ్యాయి. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కోడెమొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల కోసం భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేద పండితులు, బ్రాహ్మణులు, పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనలతో ప్రభుత్వం రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, భక్తుల సమక్షంలో గత ఏడాది నవంబర్ 20న రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 42 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ, 76 కోట్ల రూపాయలతో ఆలయ విస్తరణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.శ్రీశ్రీశ్రీ విధూశేఖర భారతీ శృంగేరి పీఠాధిపతి వారి సూచనలు, అనుమతులు తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయని తెలిపారు రాజన్న ఆలయంలో జరుగుతున్న పనుల దృష్ట్యా స్వామివారి ఏకాంత సేవలు సజావుగా కొనసాగుతున్నాయని చెప్పారు రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు భీమేశ్వర



ఆలయంలో దర్శనాలు, ఆర్జిత సేవలు కల్పిస్తున్నామని వివరించారు రాజన్న భీమన్న ఆశీస్సులు అందరిపై ఉండాలని లోకకళ్యాణం కలగాలని ఆకాంక్షిస్తూ వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనలతో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని చెప్పారు.ఈ నెల 19న శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధూశేఖర భారతీ శర్మ స్వామీజీ వేములవాడకు విచ్చేసి రాజన్న ఆలయాన్ని దర్శించి పలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు భక్తులందరూ స్వామిజీకి ఘనస్వాగతం పలుకుతూ పాల్గొనాలని ఆలయ అధికారులు కోరారు ఇచ్చట రాజన్న ఆలయ ఈఓ రమాదేవి ఆలయ అధికారులు కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం కలిసిపోరాడుదాం...

## దారం శ్రీనివాస్ రెడ్డి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

సోషల్ వెల్ఫేర్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి దారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు ప్రస్తుతం దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని పదవీ విరమణ పొందిన ఉద్యోగుల జీపీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్, లీవ్ సాలరీలు నెలల తరబడి రాక అనేక మంది తమ కూతుళ్ల వివాహాలు, కోసం అప్పులు చేస్తూ, అత్యవసర వైద్య చికిత్సలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నెలకు 700 కోట్ల రూపాయలు ఉద్యోగుల సంక్షేమం కోసం కేటాయిస్తుందని చెబుతుందని, ఆ నిధుల్లోనైనా అత్యవసర చికిత్సలు పొందుతున్న ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన వారికి ముందుగా చెల్లింపులు జరపాలని ప్రభుత్వం కరుణాపూర్వకంగా చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగుల జీవన స్థాయి మెరుగవుతుందని ఆశించామని, కానీ ఇప్పుడు దాచుకున్న డబ్బుల కోసం ధర్నాలు చేయవలసిన పరిస్థితి రావడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేసేది ప్రభుత్వ ఉద్యోగులేనని, కాబట్టి వారి సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు.టీఎన్జీవోలు ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటాయని హామీ ఇచ్చారు. టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడ ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి అరవింద్ సింగ్, జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూఏ అరవింద్ కుమార్, కోశాధికారి కే. జీవన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. సంపత్ కుమార్, ఉమెన్స్ వింగ్ రాష్ట్ర అసోసియేట్ కే. లత, అలాగే అసోసియేషన్



నాయకులు హెచ్. రాజీవ్ రాజు, డప్పు గోపాల్, ఎం. రహీముద్దీన్, కొప్పుల హనుమంతరావు, మన్నే సత్యనారాయణ, రాళ్లబండి వెంకటప్రసాద్, అస్లాం, హైమావతి, రవీందర్, శ్రావణ్, చైతన్య, ప్రీతం, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో ఆమోదించిన ధ్రువీకరణ నియామక పత్రాలను సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూఏ అరవింద్ కుమార్ వార్షిక నివేదికను సమర్పించగా, కోశాధికారి కే. జీవన్ వ్యయ పట్టికను ప్రదర్శించారు.

# రైతు ఆదాయ పెంపుకై కిసాన్ గ్రామీణ మేళా..

## పి. సుగుణాకర్ రావు, -అధ్యక్షులు, కిసాన్ జాగరణ్.

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 1, 2, 3 తేదీలలో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ్ అధ్యక్షులు రైతు నాయకులు పి సుగుణాకర్ రావు తెలిపారు. ఈరోజు నిర్వహించిన పత్రికా సమావేశంలో పి సుగుణాకర్ రావు మాట్లాడుతూ 2022, 2023 సంవత్సరాలలో రెండు పర్యాయాలు కరీంనగర్లో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేల పెద్ద ఎత్తున నిర్వహించామని ఇట్టి కిసాన్ గ్రామీణ మేల తెలంగాణలోనే అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించిన వ్యవసాయ ప్రదర్శనలుగా గుర్తించబడినది అని తెలిపారు. ఈసారి కూడా వినూత్న పద్ధతులతో ఆధునిక, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి రైతు వద్దకు చేర్చుట, రైతు పంటల అధిక ఉత్పత్తిని పెంచేల, రైతులు తమ పంటలను అధిక ధరలకు అమ్ముకునే అవగాహన, పంట మార్పిడితో వచ్చే లాభాలు, డ్రోన్స్, రోబోట్స్ లాంటి కొత్త పరికరాల వినియోగం, డైరీ, గొర్రెల పెంపకం, ఫామ్ ఆయిల్, కూరగాయలు, పండ్ల తోటలతో లాభాలు గడించడం లాంటి అనేక విషయాలపై రైతులను చైతన్య పరిచాలనే లక్ష్యంగా కిసాన్ జాగరన్ , నవనిర్మాణ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కిసాన్ గ్రామీణ మేలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికారులు భాగస్వామ్యులుగా చేసే కేంద్ర, రాష్ట్ర పథకాలు రైతులకు చేర్చే విధంగా ఈ మేళా ఉంటుందని తెలిపారు. రైతులకు కావలసిన మిషనరీ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు హెూల్ సేల్ ధరలకే వారు అమ్ముటకు కొన్ని కంపెనీలు ప్రకటించయున్నాయని తెలిపారు. రైతులకు విషయ అవగాహనతో పాటు తక్కువ ధరకే వ్యవసాయ ఇన్పుట్స్ లభించనున్నాయని తెలిపారు. నవనిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ రైతులకు, గ్రామీణ ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఈ కిసాన్ గ్రామీణ మేల ఉంటుందని ఈ తరహా లో తెలంగాణ రాష్ట్రంలో మరేక్కడ వ్యవసాయ ప్రదర్శన ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ఫౌండేషన్ సభ్యులు సాయి జ్యోతి, గంప జగన్, దుర్గం మారుతి, జెడి భగవాన్, తాడూరి బ్రహ్మం, కూరగాయల తిరుపతి, మిరియాల్కర్ ఆనంద్, నగునూరి లక్ష్మణ్, నరసింహారెడ్డి, సత్యనారాయణ రావు, కుమార్, బ్రిడ్జ్ మోహన్ రాథోడ్, భాష బోయిన ప్రదీప్ మరియు ఇతర రైతు నాయకులు పాల్గొన్నారు.




# సంస్కృతం సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం...

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, ఢిల్లీ వారిచే కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల , డైట్ కళాశాల యందు నిర్వహించబడుతున్న సంస్కృత అధ్యయన కేంద్రాల్లో 2025 బి26 విద్యా సంవత్సరానికి గాను సంస్కృతం సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్కృత అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డా. ఎం లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. సంస్కృత భాషా పరిచయం లేనప్పటికీ, సంస్కృతం నేర్చుకోవాలనె ఆసక్తి కలిగిన 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ సర్టిఫికెట్ కోర్స్ కు అర్హులని చెప్పారు. గత సంవత్సరం విశేషంగా వివిధ రంగాలకు చెందిన100 మంది ఈ కోర్సులో ప్రవేశం పొంది పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలియజేశారు. సరళ సంభాషణ మాధ్యమంగా తరగతులు నిర్వహించబడునని తెలిపారు. గృహిణీలు, విద్యార్థులు, భాషాభిమానులు, ఉద్యోగస్తులు , విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని సంస్కృత భాషా వ్యాప్తికి తోడ్పడాలని కోరారు. సర్టిఫికెట్ కోర్స్ కు సంబంధించిన పూర్తి వివరాలకై అధ్యయన కేంద్రం శిక్షిక లెక్కల రమ ను 8897393860 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు.

# బెస్ట్ లెక్చరర్ అవార్డు తీసుకున్న దొగ్గలి స్వరూప..

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

పది సంవత్సరాల నుండి సాంఘిక గురుకుల కళాశాలలో మ్యాథమెటిక్స్ లెక్చరర్ గా పనిచేస్తూ విద్యార్థినులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ సబ్జెక్టు పరంగా విద్యార్థినులను స్టేట్ ర్యాంకులకు కృషి చేసినటువంటి లెక్చరర్ ప్రతిభను గుర్తించి మన ఫౌండేషన్ ద్వారా ఆమెకు 2025 బెస్ట్ లెక్చరర్ అవార్డు ప్రకటించి దానిని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆమెకు శాలువా కప్పి మెమొంటోను , సర్టిఫికెట్ ఇచ్చి అభినందనలు తెలిపారు..



# అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై వివక్ష చూపితే సహించేది లేదు

- అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి కేరాఫ్ అడ్రస్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ కూడా అవినీతి తప్ప అభివృద్ధి పనులు చేయడంలో ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి నియోజకవర్గం అభివృద్ధి కోసం సీఎం దృష్టికి పలుసార్లు తీసుకోవచ్చామని అయినప్పటికీ తాము తీసుకువెళ్లిన పలు అంశాలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా రాష్ట్ర సర్కార్ బిజెపి ఎమ్మెల్యేలపై సవతి ప్రేమ చూపిస్తుందని ఇది అంతగా మంచిది కాదని ఆయన అన్నారు. అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి పై రాష్ట్రశాఖ వివక్ష చూపితే ఇక సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులు వేచ్చించాల్సిందిగా వినతి పత్రం అందించడం జరిగిందని ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఒకవేళ నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేదే లేదని రోడ్లపై వచ్చి నిరసనలు తెలుపుతామని ఆయన హెచ్చరించారు. తాను ఎమ్మెల్యేగా అయినప్పటి నుంచి ఇలా చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల బతుకులు ఆగమయ్యాయని ఏ ఒక్కరి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా లేరని ఆయన అన్నారు. ఒకప్పుడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అన్నపూర్ణ జిల్లాగా ప్రసిద్ధి చెందిన ఇందూరు జిల్లా ఇప్పుడు రైతులకు పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని అన్నారు. రైతులను పట్టించుకునే నాడుడే కరువయ్యారని ఆయన మండిపడ్డారు ఇటీవల వరదల బీభత్సంతో పంటల నష్టంతో రైతులు తీవ్రంగా దెబ్బతింటే వారికి నష్టపరిహారం చెల్లించడంలో, ఎంత నష్టం జరిగిందో కూడా నివేదిక కూడా తయారు చేయలేని అసమర్ధత ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు అందుకే కాంగ్రెస్ పార్టీ రైతు పక్ష పార్టీ కాదని, రైతు బక్ష పార్టీ అని అన్నారు. అలాగే డబుల్ బెడ్




రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే అందించాలని సీఎంకు కోరినట్లు తెలిపారు. గత 12 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ ల హయాంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఒక్క నిరుపేదల ప్రజలకు కూడా అర్బన్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వని ప్రభుత్వాలు అని విమర్శించారు. ఇక ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద జిల్లాగా నిజామాబాద్ జిల్లాకు ఓ పేరు ఉందని కానీ నిజామాబాద్ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుందని ప్రయాణికులకు అన్ని వసతులతో కూడిన ఒక విశాలమైన బస్టాండ్ నిర్మించాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్ ఆర్ ఐ వ్యవస్థ, డాక్టర్ల కొరత లేకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రజలకు కావాల్సిన అన్ని రకాల వైద్య సదుపాయాలు అందే విధంగా ప్రభుత్వం చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక ఆర్ఓబి పనుల్లో కేంద్రం పూర్తిగా నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అప్పటి బి ఆర్ ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేయకుండా ఆర్ఓబి నిధులు విడుదల చేయకపోవడం వారి చేతకాని తనానికి నిదర్శనమని అన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, న్యాలం రాజు, నిచ్చేంగ్ లతా కృష్ణ, పుట్ట వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కపిల్ కుటీర్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**కరీంనగర్ ,నీలగిరి వార్త:**

కరీంనగర్ సంక్షేమ ట్రస్ట్ కపిల్ కుటీర్ శిశు సంరక్షణ కేంద్రంలో శనివారం రోజున అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శిశు సంరక్షణ కేంద్రాల్లో గల బాలికలతో ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిధులుగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి , సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ శ్రీరామోజు ధనలక్ష్మి ,డిసిపిఓ పర్వీన్ , సంరక్షణ కేంద్రం ఉపాధ్యక్షుడు వకులా-రాజారెడ్డి లు మాట్లాడుతూ బాలికలు భవిష్యత్తు శక్తి రూపాలన్నారు. బాలికలు లేకుంటే భవిష్యత్తు లేదని, బాలికల సంరక్షణతో భారతదేశం వెలుగుందుతుందని తెలిపారు. బాలికలకు విద్యా ప్రాముఖ్యత ఎంతో ముఖ్యమని, ఆ దిశగా విద్యలో బాలికలు రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి సి పి యు , చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందిపూదరి , శాంత చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ , సాదినేని రమేష్, నాయిని స్వప్న సుందరగిరి సాయి కిరణ్ గౌడ్, కడే మహేష్, ఎడ్ల ప్రియాంక సంరక్షణ సిబ్బంది శ్రీనివాస్ , కృష్ణవేణి, బాల సదన్ సూపరింటెంట్ సంతోషిని , కీర్తి సరస్వతి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




# అంతర్రాష్ట్ర నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు

- గుట్టురట్టు చేసిన కామారెడ్డి పోలీస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

500 రూపాయల నకిలీ నోట్లతో ప్రారంభమైన కేసు భారీ అంతర్రాష్ట్ర దొంగ నోట్ల రాకెట్‌గా మారింది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఏఎస్పీ బి.చైతన్య రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఎనిమిది ప్రత్యేక బృందాలు దేశవ్యాప్తంగా విస్తరించిన ఈ ముఠాను గుట్టు రట్టు చేశాయి. పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు చెందిన 12 మంది సభ్యుల ముఠాలో ఎనిమిది మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నకిలీ కరెన్సీ తయారీకి ఉపయోగించిన కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, లామినేటర్లు, పేపర్లు, ఫాయిల్‌లు, మరియు రూ.3,08,300 విలువైన దొంగ నోట్లను స్వాధీన పరచుకున్నారు. సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి, సంతోష్, రాజు తదితర బృందాలు సమన్వయంతో నిందితులను పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో పట్టుకున్నాయి. ప్రధాన నిందితుడు బీహార్‌కు చెందిన ఇటనుల్ రషీద్ కాగా, ఇతడు ఎం.ఎస్.సి కెమిస్ట్రీ చదివి నకిలీ నోట్ల తయారీలో నిపుణుడని విచారణలో బయటపడింది. ప్రజలు నకిలీ కరెన్సీ చలామణిపై అప్రమత్తంగా ఉండాలని, సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సూచించాలని జిల్లా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏ.ఎస్.పి చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. దొంగ నోట్లు ఏ విధంగా గుర్తించాలో దృశ్య శ్రవణ రూపం లో తెలిపారు. త్వరలో వ్యాపారులకు కూడా అవగాహన కల్పించనునట్లు తెలిపారు.









# ఉమెన్స్ కాలేజీలో ప్రిన్సిపాల్ లావణ్య అధ్యక్షతన చైల్డ్ డే అవగాహన కార్యక్రమం

జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ స్రవంతి
జిల్లా ఎల్సిపిఓ కే అంజయ్య

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సంక్షేమ అధికారి సూచనలతో చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో శాత్రాజపల్లి వేములవాడ లోని డిగ్రీ ఉమెన్స్ కాలేజీలో ప్రిన్సిపాల్ లావణ్య అధ్యక్షతన చైల్డ్ డే గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ ప్రత్యేకంగా పిల్లలకు గల హక్కులు మరియు వారి సాధికారత గురించి అలాగే వారి ఎదురయ్య ఎటువంటి సమస్యలు ఏ విధంగా ఎదుర్కోవాలి, ప్రతి ఒక్క సమస్యకి సమస్య పరిష్కారం అనేది ఉంటుంది .కాబట్టి మీరు తప్పకుండా ఎలాంటి సమస్య ఎదురైనా కూడా 24 గంటలు అందుబాటులో ఉండే 108 నెంబర్ కి కాల్ చేయాలని పిల్లలకు గల సమస్యలు మరియు మహిళకు సంబంధిత సమస్యలు కూడా సఖి కేంద్రం ఉంది అని తెలియజేస్తూ విమెన్ టోల్ ఫ్రీ నెంబర్ 181 గురించి అవగాహన కల్పించడం జరిగింది అలానే బాల బాలికలు బాలుర తో ఏం తక్కువ కాదు అని ప్రతి రంగంలో బాలురతో బాలికలు పోటీ పడుతున్నారు విజయాలు సాధిస్తున్నారు అని చెప్పారు ధైర్యంతో ముందడుగు వేస్తూ ప్రతి దాంట్లోనూ అబ్బాయిలతో సమానంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ స్రవంతి ఎల్సిపిఓ అంజయ్య సఖి సిఏ మమత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొనడం జరిగింది




# సిరిగిరి రమేష్ హత్య కేసులో నిందుతున్ని అరెస్ట్ రిమాండ్

- వేములవాడ ఏఎస్పి శేషద్రిని రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిరిగిరి రమేష్ తో చందుర్తిలో గల భూమిని ఎస్సి కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ నిమిత్తం చిర్రం రవి. సిరిగిరి రమేష్ కు రిజిస్ట్రేషన్ చేసినాడు, కానీ పెట్రోల్ బంక్ ఇవ్వలేదు తిరిగి భూమిని రిజిస్ట్రేషన్ కూడా చెయ్యలేదు, ఈ భూమి నాదే అంటూ ఎవ్వరికైనా అమ్ముదామని ప్రయత్నాలు మొదలు పెట్టాడు ఇట్టి విషయం తెలుసుకున్న చిర్రం రవి తన భూమి తనకు దక్కాలంటే సిరిగిరి రమేష్ ను అంతం చెయ్యాలని నిర్ణయించుకొని ఎద్దండి వెంకటేష్, మరియు అలా వంశీ లు కలిసిపథకం ప్రకారం తేదీ 19 సెప్టెంబర్ రోజున రాత్రి అందాజ 08:00 గంటల సమయంలో పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో కారు ఆపి, కారులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్ ను,అలా వంశీ కదలకుండా గట్టిగా కాళ్లు పట్టుకొని ఉండగా, చిర్రం రవి కారు వెనక సీట్లో కూర్చొని సిరిగిరి రమేష్ ను కదలకుండా గట్టిగా పట్టుకోగా, డ్రైవర్ సీట్ లో కూర్చున్న ఏద్దండి వెంకటేశు వారితో తెచ్చుకున్న కత్తితో సిరిగిరి రమేష్ గొంతులో, చాతిపై పలు మార్లు పొడిచి హత్య చేసినారు. తర్వాత సిరిగిరి రమేష్ చనిపోయడని నిర్ధారించుకొని ఎద్దండి వెంకటేష్ శవాన్ని కారులో తీసుకువచ్చి వేములవాడ లోని నంది కమాన్ సమీపంలో గల రమేష్ యొక్క నందీశ్వర టౌన్ షిప్ వెంచర్ లో కారు వదిలిపెట్టి పారిపోయారు మరియు రవి తనకు తెలిసినటువంటి వారి వారితో సిరిగిరి రమేష్ వద్ద చాలా ఫ్లాట్లు మధ్యవర్తిగా ఉండి కొనిపించినాడు సిరిగిరి రమేష్ అందులో చాలా ఫ్లాట్లను డబుల్ రిజిస్ట్రేషన్ చేసినాడు. అట్టి ఫ్లాట్ల గురించి కూడా ఇద్దరి మధ్యలో గొడవలు ఉన్నాయి. చిర్రం రవి ని పట్టుకొని రిమాండ్ కు తరలించడజరిగింది. ఇట్టి కేసులో నిందితులైన ఏద్దండి వెంకటేష్ మరియు అలా వంశీ లను గతంలో రిమాండ్ కు తరలించడం జరిగినది. నేరస్తుని పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్సై రామ్మోహన్ మరియు సిబ్బంది తిరుపతి, సమియుద్దిన్, రాజకుమార్, పాషా గోపాల్ రివార్డుతో అభినందించడం జరిగింది.




# శిక్షణా తరగతులు పరిశీలించిన సమగ్ర శిక్ష కోఆర్డినేటర్

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచంగిపుట్టు మండలంలో జరుగుతున్న తరల్ రెండో విడత చివరి రోజు శిక్షణా కార్యక్రమాలకు రాష్ట్ర సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ కల్పన శైల హాజరై మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని పాఠశాలలో విధిగా అమలు చేయాలని, విద్యార్థిని విద్యార్థుల అభ్యసనా స్థాయిలు పెంపొందించుటకు ప్రతి ఉపాధ్యాయులు తమ ఆటంకాలను అధిగమించి అత్యున్నత స్థాయిలో తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తద్వారా జిల్లా స్థాయిలో విద్యార్థిని విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలని సూచించారు. ప్రతీ టీచర్ సమస్య వైపు చూడకుండా లక్ష్యం వైపు ముందుకు నడవాలి అని అన్నారు. విద్యార్థులు కు ఎఫ్ ఎల్ ఎన్ స్టూడెంట్స్ కిట్స్ ఇచ్చామని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఉప్పే మహా లక్ష్మయ్య మరియు ఆర్పీ తులసి ఎంఈఓ1 ,2 లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అధికారుల ఏకపక్ష నిర్ణయాలు భక్తుల మనోవిశ్వాసాలను దెబ్బతిసే విధంగా ఉన్నాయి

భీమేశ్వర ఆలయంలో ఇంకా పూర్తికాని పనులు..?
ఆందోళనలో రాజన్న భక్తులు..?
-గడప కిషోర్ రావు విశ్వ హిందూ పరిషత్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పేరుతో ప్రధాన ఆలయమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మూసివేత గురించి ముందస్తు సమాచారం తెలియ జేయకుండా ప్రెస్ నోట్ ఇచ్చి భక్తలకు ఆలయ దర్శనం నిలిపివేస్తునట్లు తెలియ పరచడం పట్ల ముమ్మాటికీ భక్తుల విశ్వాసాలు మొక్కులు హక్కులు దెబ్బ తింటున్నాయి భీమేశ్వర స్వామి ఆలయంలో పూర్తిస్థాయిగా పనులు పూర్తి కానప్పటికీ కోడెమొక్కలను,పూజలను, ఇతర ఆర్జిత సేవలను మార్చడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. అలాగే ఆలయ అభివృద్ధి పనులులు ఎప్పుడు ప్రారంభించి ఎప్పటికీ పనులు పూర్తి చేస్తారో స్పష్టంగా తెలియ పరచలేదు వీటిపై త్వరలో అఖిలపక్ష ఆధ్వర్యంలో కార్యాచరణ పేర్కొంటామని గడప కిషోర్ రావు విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలియజేశారు






# కల్లుగీత వృత్తిపై కేంద్రం చిన్నచూపు

**నీలగిరి వార్త ,కామారెడ్డి**

కల్లుగీత వృత్తిని ప్రభుత్వం ప్రోత్సహించాలని కల్లుగీత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ కోరారు. కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశీయ వస్తువులనే వాడాలని చెప్పే కేంద్ర ప్రభుత్వం ప్రకృతి పానీయాలైన నీరా, కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ ప్రశ్నించారు.పట్టణంలోని ఆర్? అండ్?బీ గెస్ట్ హౌస్?లో శనివారం గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ.. సాఫ్ట్ డ్రింక్?లను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు రూ. కోట్లల్లో ప్రజల నుండి దండుకుంటున్నాయన్నారు.ఇన్నేళ్లలో కేంద్రంలోని బీజేపీ సర్కారు ఒక్క పథకమైనా గీత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిందా అని ప్రశ్నించారు. వారు పెంచిన జీఎస్టీని వారే తగ్గించి ప్రజలను పండుగ చేసుకోండని ప్రధాని అంటున్నారని, నిరుపేదలందరికీ ఇంటికి రూ.20 లక్షలు ఇస్తే సంబురంగా పండుగ చేసుకుంటారన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులను కోటీశ్వరులను చేస్తామంటున్నారని, కల్లుగీత సొసైటీ సభ్యుల గురించి ఎందుకు ఆలోచించరని నిలదీ శారు.తమ వృత్తిని ఆధుని కరించి నీరా, తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్స హించి యువతీ యువకులకు ఉపాధి కలిగించే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి సిరిపురం రమేష్ మాట్లాడుతూ.. చెట్ల పెంప కానికి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇచ్చి




హైబ్రిడ్ తాటి, ఈత వనాలు పెంచా లన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని, ప్రతి జిల్లాలో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు.కల్తీకల్లు పేరుతో కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని రైతు బీమా తరాహాలోనే గీత కార్మికులందరికీ గీతన్న భీమాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వెంకట్ గౌడ్, ఉపాధ్యక్షుడు యాదగిరి గౌడ్, రవీందర్ గౌడ్ శంకర్ గౌడ్, మోహన్ గౌడ్, కార్యదర్శులు రమేష్ గౌడ్, రాజా గౌడ్, కమిటీ సభ్యులు స్వామి గౌడ్, హన్మాగౌడ్, కృష్ణాగౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారులను కుటుంబ సభ్యులకు అప్పగింత

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**



అరకులోయ బాలుర గురుకుల విద్యాలయం నుంచి తప్పిపోయిన చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని స్థానిక ఎస్సై పాపినాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు అరకులోయ మండల కేంద్రంలోని బాలుర గురుకుల విద్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన ఇద్దరు చిన్నారుల విద్యనభ్య సిస్తున్నారని చెప్పారు. మండల కేంద్రంలో నడుచుకుంటూ వస్తున్న చిన్నారులను ఆపాయ్యంగా తీసుకుని వారి తల్లిదండ్రుల వివరాలను రాబట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు చరవాణి ద్వారా బాధిత చిన్నారుల తల్లిదండ్రులకు సమాచారం అందించామని అన్నారు. చిన్నారుల తల్లిదండ్రుల చెంతకు అప్పగించి వారి బంగారు భవిష్యత్తుకు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రోత్సహించాలని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

## విద్యా సామార్థ్యాలు మెరుగుపడేలా బోధన అందించాలి

### ఎంఈఓ సుందర్ రావు.

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

గిరిజన చిన్నారుల్లో విద్యా సామార్థ్యాలు మెరుగుపడేలా బోధన సాగించాలని మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు సూచించారు. మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో తరల్ శిక్షణ సోమవారం ముగింపు జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రతిఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. సమయపాలన పాటించి బాలల్లో నూతనోత్తేజం కలిగించేలా విద్యా సామార్థ్యాలు పెంచాలని ఆయన సూచించారు. రెండు దశల్లో 382మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలో గల అన్ని పాఠశాలలఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## దివంగత నేతకు ఘన నివాళులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం మాజీ మంత్రి, దివంగత నేత గుడివాడ గురునాథరావు 70వ జయంతి వేడుకలను శనివారం వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు అభిమానులకు పంచిపెట్టారు దివంగత నేత గుడివాడ గురునాథరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏడువాక సత్యారావు మాట్లాడుతూ పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడిగా వారి గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. దివంగత వైసిపి నేతల ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు నాయకులు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చోడవరం ఎంపీపీ గాడి కాసమ్మ, పల్లా నర్సింగ్ రావు, మూడెడ్ల శంకర్రావు, వార్డు మెంబర్లు పుత్రేవు శ్యాం ప్రసాద్, దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ (సత్య), పుల్లేటి వెంకటేష్ దన్నిన వెంకట్రావు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు




## బువ్వ ఎక్కువ ... బలం తక్కువ ...!!!

### బ్యాలెన్స్ ఫుడ్ (సమతుల్య ఆహారం) ఊసే లేదు
### తినే తిండి లో 67% అన్నమే
### ఆహారంలో ప్రొటీన్లు, మినరల్స్ , విటమిన్లు అందక రోగాలు
### రసాయనక ఎరువులు, కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలతో ప్రాణాలకు ముప్పు
### ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐ సి ఎం ఆర్) వెల్లడి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఆరోగ్య జీవనానికి అన్నమే ప్రధానం కాదు, ... మనం తీసుకుంటున్న ఆహారంలో ప్రోటీన్లు, మినరల్స్, విటమిన్లు ఎంతవరకు ఉన్నాయనేది గమనించాలని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐ.సి.ఎం.ఆర్) హెచ్చరిస్తోంది. ఆరోగ్యకరంగా ఉండాలంటే మనం తీసుకునే ఆహారం బ్యాలెన్సడ్ గా వుండాలని వైద్యులు చెబుతున్నారు. బ్యాలెన్సడ్ డైట్ (సమతుల్య ఆహారం) నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ముప్పు తప్పదని ఐ సి ఎం ఆర్ స్టడీలో తేలింది. దిగుబడుల కోసం మితిమీరిన రసాయనికి ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకం తో మానవాళికి ముప్పు తప్పదని చెప్పకనే చెబుతున్నారు. తినే తిండిలో 67% అన్నమే ఉంటుందని ఐ.సి.ఎం.ఆర్ అధ్యయనంలో తేలింది. నేషనల్ గైడ్ లైన్స్ ప్రకారం ప్రతిరోజు 2 వేల కేలరీల ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. అందులో 50% లోపు మాత్రమే కార్బోహైడ్రేట్స్ ఉండాలి. మనం తినే తిండిలో బ్యాలెన్స్ లేకపోవడంతో షుగర్, బీపీ, గుండె జబ్బులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. రసాయనిక ఎరువులు, రకరకాల క్రిమిసంహారక మందులు వాడుతున్న కారణంగా ఆహార ధాన్యాలు లో కల్తీ జరుగుతోందని వైద్య రంగాలు చెబుతున్నాయి. సేంద్రీయ, దేశీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని వైద్య నిపుణులు సీనియర్లు హితవు పలికారు.



# పత్రికా స్వేచ్ఛపై అక్రమార్కుల దాడి!!

## విలేకరి కుటుంబీకుల అంతు చూస్తామన్న అక్రమార్కులు!!

## విలేఖరిని అంత చూస్తామంటూ హెచ్చరిస్తున్న అక్రమార్కులు!?

**బుచ్చయ్యపేట/ చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**




ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న పత్రిక స్వేచ్ఛపై అక్రమార్కులు దాడి చేసిన సంఘటన అనకాపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలోప్రభుత్వ ఆస్తులను పరిరక్షించి ఆక్రమణదారునీ పై చర్యలు తీసుకోవాలని వార్త రాసిన విలేకరి ఇంటి పైకి అర్ధరాత్రి అక్రమార్కులు దాడికి వెళ్ళి విలేకరి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసిన సంఘటన బుచ్చయ్యపేట మండలంలో చోటు చేసుకుంది. బుచ్చయ్య పేట మండలంలో విశాలాంధ్ర దినపత్రిక ప్రతినిధి రాసిన వార్త ప్రకారం మండలంలోని పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 52 లో ప్రభుత్వ స్థలాన్ని గ్రామానికి చెందిన గోకివాడ సత్తిబాబు అనే వ్యక్తి అధికారులు చెప్పిన ప్రకారం సుమారు మూడు సెంట్లు స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఈ విషయంపై గతంలో స్థానిక తహసీల్దార్ అక్రమ గృహ నిర్మాణ పనులు ఆపమని ఇంటికి నోటీసులు అంటించినా సరే అధికారుల ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా అక్రమ నిర్మాణం కొనసాగించాడు. ఈ సంఘటనపై వార్త రాసిన ప్రతినిధి ఇంటికి శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో అక్రమ నిర్మాణం చేపడుతున్న వ్యక్తులు వెళ్లి విశాలాంధ్ర ప్రతినిధితో పాటు వారి కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ, చంపేస్తామని ఎలా తిరుగుతావో చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడడం తో కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు. రాత్రంతా నిద్ర హారాలు లేకుండా ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని ఉన్న సంఘటన చూస్తుంటే పత్రిక స్వేచ్ఛపై అక్రమార్కులు ఏ విధంగా దౌర్జన్యం చేస్తున్నారు ఇట్టే అర్థమవుతుంది. అవసరానికి ఆహ్వానించి అతిధి మర్యాదలు చేసే ప్రజాప్రతినిధులు విలేకరులను పట్టించుకోకపోవడం అక్రమార్కులకు సహకరించడంతోనే ఇటువంటి దాడులు పునరావృత్తం అవుతున్నాయని అభిప్రాయాలు లేకపోలేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిస్వార్థంగా ప్రజా సమస్యలకు కృషి చేస్తూ ప్రభుత్వ ఆస్తులను రక్షించేందుకు తన వంతు సహకారం అందించిన విలేకరిపై దాడులు జరుగుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఆస్తులను కాపాడడానికి ఉన్నారా లేక అక్రమార్కులకు సహకరిస్తూ తమ జేబులు నింపుకోవడానికి ఉన్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారులు నోటీ సులు అంటించి ఊరుకోవడం దానిని మరలా నిర్మిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరించడం చూస్తుంటే ప్రభుత్వ ఆస్తులను అధికారులు ఏ విధంగా పరిరక్షిస్తున్నారు ఇట్టే అర్థమవుతుంది. ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకువచ్చిన విలేకరిపై దాడులకు ప్రయత్నించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని విలేకరుల సంఘాలు హెచ్చరిస్తున్నాయి.పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే విధంగా అర్ధరాత్రి జర్నలిస్టుల ఇంటికి నేరుగా వెళ్లి అలజడి సృష్టించిన ఆక్రమణదారుడు కుటుంబ సభ్యులు గోకివాడ రమణ, గోకివాడ నాయుడు, గోకివాడ సత్తిబాబు పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు కుటుంబానికి రక్షణ కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని బుచ్చయ్యపేట మండల పోలీస్ స్టేషన్ కు ఏపీడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# చెరకు రైతుకు ది దిక్కెవ్వరు ...

## రైతాంగాన్ని ఆదుకునే నాధుడే కరువయ్యారు ... ???

## రెడ్డిపల్లి అప్పలరాజు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

విపత్కర పరిస్థితుల్లో చెరకు రైతును ఆదుకునే దిక్కు కోసం ... బిక్కుబిక్కుమంటూ ఎదురుచూపులు చూస్తూనే ఉన్నాడు. ఎన్నికల ముందు, తరువాత గోవాడ సుగర్స్ ను ఆదుకుంటామని, పూర్వ వైభవం తీసుకొస్తామని కార్మికులను కర్షకులను నమ్మబలికిన కూటమి నాయకులు మోసం చేసారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మీడియా కు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సహకార రంగానికి రోల్ మోడల్ గా నిలిచిన గోవాడ సుగర్స్ ను శిధిలావస్థకు వెంటిలేటరు పై చేర్చిన ఘనత కూటమి నాయకులదే అని అన్నారు. చోడవరం, మాడుగుల నియోజక వర్గాల్లో లక్ష మందికి పైగా కర్షకులు కార్మికులు చెరుకు పండి స్తూ, గోవాడ సుగర్స్ పైన ఆధారపడి జీవిస్తుండగా, కూటమి నాయకులు మాత్రం డిస్టలరీ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, సాధ్యా సాధ్యాలు పై సర్వే చేయకుండా రైతాంగాన్ని నమ్మిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం 5 ఏళ్లలో రూ.89 కోట్లు నిధులు ఇచ్చి షుగర్ ఫ్యాక్టరీను ఆదుకోగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2023-24 సీజన్లో చెరుకు సప్లై చేసిన రైతులకు చెల్లించవలసిన టన్నుకు రూ.150 కూడా ఇవ్వలేదని అన్నారు. 2024-25 సీజన్లో లక్ష 7 వేల టన్నులు చెరుకు క్రషింగ్ జరపగా, దానిలో జనవరి 21 నుండి ఫిబ్రవరి 4 వరకు మాత్రమే మొదట పేమెంటుగా టన్నుకు రూ. 3 వేలు చొప్పున పేమెంట్ చేశారని తెలిపారు. ఆ తర్వాత ఏప్రిల్ 10 వరకు ఫ్యాక్టరీ క్రషింగ్ జరిపిన రైతులకు నేటికీ పేమెంట్లు ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వ సహకారం ఉంటే నే తప్ప రైతులను, కార్మికులను ఆదుకునే పరిస్థితి లేదని, భవిష్యత్తు అంధ కారమని తెలిసినా దశాదిశా ముందుకు ఎలా సాగుతుందో దిక్కు తోచని స్తితి లో జూన్ నెల వచ్చినా చెరుకు పంట సాగుచేయాలో వద్దో తెలియని అయోమయంలో రైతులు ఉన్నారన్నారు. క్రషింగ్ సీజన్ కు ముందు ప్రతి 15 రోజులకు పేమెంట్లు ఇస్తామని, ప్రభుత్వం నుండి నిధులు తీసుకొస్తామని హామీలు ఇచ్చిన ఎం.పి. సి.ఎం రమేష్ కార్యాచరణలో శూన్యమన్నారు. కార్మికులకు నెలలు తరబడి జీతాలు ఇవ్వకపోగా అన్ సీజన్ పేరిట ఎక్కువమంది కార్మికులను ఇంటికే పరిమితం చేయడంతో భార్య పిల్లలతో బతకలేక, బ్రతుక బండిని ఈదలేక, అసలు ఉద్యోగం ఉందో లేదో తెలియక, అరకొర పస్తులతో, అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోవాడ సుగర్స్ ను నమ్ముకున్న కార్మికులు, కర్షకులకు బకాయిలు చెల్లించి న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు.



# కార్మికులు నమ్మించి నట్టేట ముంచిన టిడిపి ఎమ్మెల్యేల మరో ఘరానా..!!!

## చెరకు వద్దు - మొక్కజొన్నే ముద్దు
## - మొక్కజొన్న పై విస్తృత ప్రచారం
## - రైతాంగాన్ని ఆదుకునే నాధుడే కరువయ్యారు ... ???
## - ఏ.పి. చెరకు రైతు సంఘం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

విధి విపత్కర పరిస్థితుల్లో చెరకు రైతును ఆదుకునే దిక్కు కోసం బిక్కు బిక్కుమంటూ ఎదురుచూపులు చూస్తున్న సమయంలో చెరకు పంట వలన నష్టాలు, మొక్కజొన్న పంట వలన లాభాలు పై చోడవరం ఎమ్మెల్యే కె. ఎస్.ఎన్.ఎస్. రాజు రెండు నియోజ కవర్గాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తు న్నారు. ఎన్నికల ముందు, తరువాత గోవాడ సుగర్స్ ను ఆదుకుంటామని, పూర్వ వైభవం తీసుకొస్తామని కార్మికులను, కర్షకులను నమ్మబలికిన కూటమి నాయకులు, స్థానిక ఎమ్మెల్యేలు నేటికీ మోసం చేస్తూనే ఉన్నారని ఏపీ చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు వెంకటరమణ (కాసుబాబు), రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు లు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మీడియా కు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సహకార రంగానికి రోల్ మోడల్ గా నిలిచిన గోవాడ సుగర్స్ ను శిధిల స్థితికి, వెంటిలేటరు పై చేర్చిన ఘనత అధికార తెలుగుదేశం నాయకులు ఇప్పుడు కొత్త పాట (మొక్కజొన్న /డిస్టలరీ ప్లాంట్ ) అని అన్నారు. చోడవరం, మాడుగుల నియోజక వర్గాల్లో లక్ష మందికి పైగా కర్షకులు, కార్మికులు చెరుకు పండిస్తూ, గోవాడ సుగర్స్ పైన ఆధారపడి జీవిస్తుండగా, కూటమి (టిడిపి బిజెపి జనసేన) నాయకులు మాత్రం డిస్టలరీ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, సాధ్యా సాధ్యాలు పై సర్వే చేయకుండా రైతాంగాన్ని నేటికీ నమ్మిస్తూ బకాయిలు చెల్లించకుండా నిలువునా మోసం చేస్తున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వం 5 ఏళ్లలో రూ.89 కోట్లు నిధులు ఇచ్చి షుగర్ ఫ్యాక్టరీను ఆదుకోగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2023-24 సీజన్లో చెరుకు సప్లై చేసిన రైతులకు చెల్లించవలసిన టన్నుకు రూ.150 కూడా ఇవ్వలేదని అన్నారు. 2024-25 సీజన్లో లక్ష 7 వేల టన్నులు చెరుకు క్రషింగ్ జరపగా, దానిలో జనవరి 21 నుండి ఫిబ్రవరి 4 వరకు మాత్రమే మొదట పేమెంటుగా టన్నుకు రూ. 3 వేలు చొప్పున పేమెంట్ చేశారని తెలిపారు. ఆ తర్వాత ఏప్రిల్ 10 వరకు ఫ్యాక్టరీ క్రషింగ్ జరిపిన రైతులకు నేటికీ పేమెంట్లు ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వ సహకారం ఉంటే నే తప్ప రైతులను, కార్మికులను ఆదుకునే పరిస్థితి లేదని, భవిష్యత్తు అంధ కారమని తెలిసినా దశాదిశా ముందుకు ఎలా సాగుతుందో దిక్కు తోచని స్తితి లో,.... చెరుకు పంట సాగుచేయాలో వద్దో తెలియని అయో మయంలో రైతాంగం ఉన్నారన్నారు. క్రషింగ్ సీజన్ కు ముందు,... ఫ్యాక్టరీ మహాజన సభలో ప్రతీ 15 రోజులకు పేమెంట్లు ఇస్తామని, ప్రభుత్వం నుండి నిధులు తీసుకొస్తామని హామీలు ఇచ్చిన ఎం.పి. సి.ఎం రమేష్, చోడవరం మాడుగుల ఎమ్మెల్యేలు జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర లు చేసిన హామీలు కార్యాచరణలో శూన్యమయ్యాయని తెలిపారు. కార్మికులకు నెలలు తరబడి జీతాలు ఇవ్వకపోగా అన్ సీజన్ పేరిట ఎక్కువమంది కార్మికులను ఇంటికే పరిమితం చేయడంతో భార్య పిల్లలతో బతకలేక, బ్రతుక బండిని ఈదలేక, అసలు ఉద్యోగం ఉందో లేదో తెలియక, అరకొర పస్తులతో, అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోవాడ సుగర్స్ ను నమ్ముకున్న కార్మికులు, కర్షకులకు బకాయిలు చెల్లించి, న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ ఏడాది ఫ్యాక్టరీ చెరుకుగానుగా ఆడుతున్నది లేనిది స్పష్టతనివ్వాలని ప్రభుత్వానికి, కర్మాగారం యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

